www.prajanaava.in

Telugu Daily

# ప్రజానావ

ప్రతి అక్షరం జనం కోసం..

పేజీలు : 10 | వెల రూ.5.00

ప్రజానావ
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
తెలుగు రాష్ట్రాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రజానావ దినపత్రికలో అతి తక్కువ ధరకే ప్రకటనలివ్వండి!
వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.
: 99484 33277 / 7288825681

Published from: Karimnagar, Circulated to : Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahabubnagar

హైదరాబాద్ | సంపుటి : 02 | సంచిక : 102 | మంగళవారం | 23 సెప్టెంబర్, 2024

## గుజరాత్‌లో ఘోరం



- ఆరేండ్ల బాలికపై ప్రిన్సిపాల్ లైంగికదాడికి యత్నం
- ప్రతిఘటించడంతో గొంతు నులిమి హత్య
- పాఠశాల వెనుక భాగంలో మృతదేహం లభ్యం
- నిందితుడిని రిమాండ్‌కు తరలించిన పోలీసులు

..2లో

## మహిళపై ఉపాధ్యాయుడి లైంగికదాడికి యత్నం

- తన ఇంట్లో అద్దెకు ఉంటున్న మహిళపై అత్యాచార యత్నం
- తప్పించుకుని 100కి డయల్
- పోలీసులకు ఫిర్యాదు
- నిందితుడికి ఖాకీల మద్దతు?
- కేసును నీరుగార్చుతూ సయోధ్య
- బాధితురాలి కుటుంబ సభ్యులతో వాట్సప్ గ్రూపులో వీడియో పోస్ట్.. కాసేపటికే డిలీట్..
- జమ్మికుంటలో హాట్ టాపిక్‌గా అత్యాచార యత్నం కేసు

..2లో



# వన్ స్టేట్.. వన్ కార్డు

## ఇక డిజిటల్ కార్డు విధానం

- పైలెట్ ప్రాజెక్టుగా అమలుకు నిర్ణయం
- ఉన్నత స్థాయి సమీక్షలో సీఎం ఆదేశాలు
- రాజస్థాన్, హరియాణా, కర్ణాటక రాష్ట్రాల్లో అమల్లో ఉన్న విధానాల అధ్యయనం

**హైదరాబాద్,సెప్టెంబర్ 23 :** రాష్ట్రంలో కుటుంబ డిజిటల్ కార్డుల జారీకి కార్యాచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. డిజిటల్ కార్డులపై మంత్రులు దామోదర రాజనర్సింహ, ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి వైద్యారోగ్యశాఖ ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. కుటుంబ డిజిటల్ కార్డుల జారీ కోసం ప్రతి నియోజకవర్గంలోని ఒక పట్టణం, ఓ గ్రామంలో పైలట్ ప్రాజెక్టు చేపట్టాలని రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు. 'వన్ స్టేట్.. వన్ డిజిటల్ కార్డు' విధానం చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. రేషన్, ఆరోగ్య సేవలతోపాటు సంక్షేమ పథకాలన్నీ ఒకే కార్డు ద్వారా అమలు చేసేలా ప్రణాళిక చేస్తోంది. కుటుంబ డిజిటల్ కార్డు ద్వారా రాష్ట్రంలో ఎక్కడైనా సంక్షేమ పథకాలు పొందేలా ప్రణాళికలు వేయాలని సీఎం సూచించారు. డిజిటల్ కార్డులో కుటుంబ సభ్యులందరి హెల్త్ ప్రొఫైల్ పొందుపరిచి, దాని ద్వారానే ఆరోగ్య సేవలు అందించాలన్నారు. అర్హులందరికీ కుటుంబ డిజిటల్ కార్డులు అందేలా చర్యలు తీసుకోవాలని, దీని కోసం జిల్లాల వారీగా ప్రత్యేక వ్యవస్థ ఉండాలని సీఎం సూచించారు. రాజస్థాన్, హరియాణా, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో అమల్లో ఉన్న విధానాలను అధ్యయనం చేయాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు.



## బంగారం ధర పైపైకి

మరింత దిగజారిన రూపాయి విలువ

ఆర్థిక మందగమనం తప్పదన్న సంకేతం

.. 2లో

## కేరళ యువకుడికి మంకీపాక్స్




**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23 :** ప్రాణాంతక మంకీపాక్స్‌కు సంబంధించి భారత్‌లో మరో కేసు నమోదైంది. 'ఆరోగ్య ఆత్యయిక స్థితి'కి దారితీసిన 'క్లేడ్ 1బీ' స్ట్రెయిన్‌గా దీన్ని గుర్తించారు.

మిగతా 3 లో



## సన్నాలు, దొడ్డు వడ్లకు వేర్వేరు కొనుగోలు కేంద్రాలు

2 లో..

అవకతవకలకు పాల్పడిన మిల్లర్లకు నో ప్యాడీ

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

# కూల్చివేతలు ఆపండి

- బాధితుల ఫిర్యాదుతో హైకోర్టు ఆదేశాలు
- దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్ నిర్ధారించండి



**హైదరాబాద్, సెప్టెంబర్ 23:** చెరువులు, నాలాలపై ఆక్రమణలను కూల్చివేస్తూ దూసుకెళ్తున్న హైడ్రాకు తెలంగాణ హైకోర్ట్ కీలక ఆదేశాలు జారీ చేసింది. దుర్గం చెరువు పరిసరాల్లో హైడ్రా కూల్చివేతల పై హైకోర్ట్ స్టే విధించింది. 2014లో జారీ చేసిన ప్రిలిమినరీ నోటిఫికేషన్‌పై దుర్గం చెరువు పరిసర నివాసితులు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ఈ మేరకు వారు పిటిషన్ దాఖలు చేశారు. ఈ అభ్యంతరాలను లేక్ ప్రొటెక్షన్ కమిటీ పరిగణలోకి తీసుకోవాలని హైకోర్ట్ పేర్కొంది. దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్ నిర్ధరణ శాస్త్రీయంగా జరగలేదంటూ పలువురు దాఖలు చేసిన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. ఎఫ్‌టీఎల్ బాధితుల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. వారంలోపు చెరువుల పరిరక్షణ కమిటీ ముందు హాజరై అభ్యంతరాలను చెప్పాలని బాధితులకు సూచించింది.

మిగతా 2 లో

## చైల్డ్ పోర్నోగ్రఫీ ముమ్మాటికీ నేరమే

- దీనిని పోక్సో చట్టంలో చేర్చాలని కేంద్రానికి సూచన
- మద్రాస్ హైకోర్టు తీర్పును రద్దు చేస్తూ సుప్రీం తీర్పు



.. 2లో

## ఎందుకు వెళ్లనివ్వరూ?

- గాంధీ దవాఖానలో వసతుల పరిశీలనకు వెళ్లిన బీఆర్ఎస్ బృందం
- అడ్డుకున్న పోలీసులు
- దవాఖాన వద్ద ఉద్రిక్తత
- పోలీసుల తీరుపై మండిపడ్డ కేటీఆర్



3 లో..

## అమృత్‌లో అవినీతిపై సీవీసీ విచారణ అవసరం



కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

2 లో..

## కుల గణన పేరు చెబితేనే ప్రధానికి భయం

బీజేపీ బహుజన వ్యతిరేకి అంటూ రాహుల్ విమర్శలు



## గూండాల రాజ్యం

- ఎమ్మెల్యే సునీత ఇంటిపై దాడి దారుణం
- వరుస దాడుల వెనక కాంగ్రెస్ కుట్రలు
- ఎమ్మెల్యే హరీశ్‌రావు ఘాటు విమర్శలు

## పంటలు ఎండుతున్న కానరాదా?

- కృష్ణాలో నీళ్లున్నా.. ఎందుకు ఇవ్వడం లేదు
- ముగ్గురు మంత్రులు ఉన్నా ఫలితం లేదు
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు

3లో..



# అమృత్‌లో అవినీతిపై సీవీసీ విచారణ అవసరం

**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్**

**హైదరాబాద్, సెప్టెంబర్ 23:** ప్రజల దృష్టి మరల్చేందుకే కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌లు డ్రామాలాడుతున్నాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. అమృత్‌లో జరిగిన అవినీతి బయటకు రావాలంటే సీవీసీ విచా రణను కోరాలని డిమాండ్ చేశారు. దేశం లోని పట్టణాల్లో మౌలిక వసతులు మెరుగుపర్చే ఒక సదుద్దేశంతో కేంద్ర ప్రభుత్వం అమృత్ పథకాన్ని ప్రవేశపెడితే గత బీఆర్‌ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు పెద్దఎత్తున అవినీతికి పాల్పడుతూ ఈ పథకం ప్రయోజనాలు ప్రజలకు అందకు ండా చేస్తున్నాయని విమర్శలు చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకంలో పెద్దఎత్తున అవినీతికి పాల్పడి తమకు కావాల్సిన వాళ్లకే కాంట్రాక్టులు కట్టబెట్టిందని బీఆర్‌ఎస్ ఆరోపి స్తుంటే, గత బీఆర్‌ఎస్ ప్రభుత్వమే అవినీతికి పాల్పడిరదని కాంగ్రెస్ ప్రత్యారోపణలు చేయడం దొందుదొందే అన్న విధంగా ఉంద న్నారు. కాంగ్రెస్ 6 గ్యారంటీల అమలులో వైఫ ల్యాలపై ప్రజల దృష్టి మళ్లించేందుకు వీరిరువు రూ సవాళ్లు, ప్రతిసవాళ్లు చేసుకుంటూ డ్రామా చేస్తున్నారని దుయ్యబట్టారు. అమృత్‌లో ఎలాంటి అవినీతి జరగలేదని, కాంట్రాక్టు కట్టబెట్టడంలో పక్షపాతం చూపలేదని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తే తక్షణమే సీవీసీకి లేఖ రాయాలన్నారు. లేకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతికి పాల్పడిన ట్టు భావించాల్సి వస్తుందని అన్నారు. సీవీసీ లేఖ రాస్తే దీనిపై విచారణ జరిపేందుకు సీవీసీని ఒప్పించేలా నేనే వ్యక్తిగతంగా చొరవ చూపుతానని తెలిపారు.

# కుల గణన పేరు చెబితేనే ప్రధానికి భయం

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23:** కులగణన పేరు చెప్పడానికే ప్రధాని భయప డుతున్నారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బీజేపీపై మండి పడ్డారు. బీజేపీ బహుజన వ్యతిరేకి ఆయన ఆరోపించారు. కేంద్రం తమకు వ్యతిరేకంగా ఎన్ని ప్రచారాలు చేసినా.. రిజర్వేషన్లను కాపాడు కుంటామన్నారు. బహుజనులు వారి హక్కులను పొందడం బహుశా ఇష్టం లేదేమోనని సోషల్ మీడియా వేదికగా ఆరోపించారు. బహుజన వ్యతిరేక బీజేపీ ఎన్ని అబద్ధాలు వ్యాప్తి చేసినా రిజర్వేషన్లకు నష్టం జరగనివ్వం. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని తొలగించి సమగ్ర కులగణన జరిపి ప్రతీ వర్గానికి హక్కులు, వాటా, న్యాయం జరిగేవరకు ఆగబోము‘ అని రాహుల్ అన్నారు. కులగణన అనేది దేశంలోని రాజకీయ సమస్య మాత్రమే కాదని, వెనకబడిన వర్గాల వారికి న్యాయం చేయడమే తన జీవిత లక్ష్యమని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ఇప్పటికే పలుమార్లు రిజర్వేషన్ల గురించి మాట్లాడిన విషయం తెలిసిందే. ఇటీవల అమెరికా పర్యటనలో ఉన్న కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ రిజర్వేషన్ల అంశంపై చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. ప్రస్తుతం భారత్‌లో ఆదివాసీలు, దళితులు, ఓబీసీలకు సరైన ప్రాధాన్యం దక్కడం లేదని రాహుల్ గాంధీ అన్నారు. అప్పటివరకు అభివృద్ధిలో వారి భాగస్వామ్యం అంతంత మాత్రంగానే ఉ ందన్నారు. దేశంలో అన్నివర్గాల వారికీ పారదర్శకంగా అవకాశాలు లభించే పరిస్థితులు వచ్చిన తర్వాతే రిజర్వేషన్ల రద్దు గురించి తమ పార్టీ ఆలోచిస్తుందని వ్యాఖ్యానించారు. దీంతో ఆయన వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. రాహుల్‌పై విమర్శలు వచ్చాయి. దీంతో ఆయన తన వ్యాఖ్యలపై క్లారిటీ ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది.

# కేసీఆర్ కుటుంబాన్ని కాపాడుతున్న పొంగులేటి

**కాంగ్రెస్ పెద్దలతో కేసీఆర్ లోపాయకారి ఒప్పందం**

**బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి ఆరోపణలు**



**హైదరాబాద్, సెప్టెంబర్ 23:** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబాన్ని కాపాడుతుందే కాంగ్రెస్ పార్టీ అంటూ బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వ ర్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ.. కేసీ వేణు గోపాల్ దగ్గర కేసీఆర్ కుటుంబం చేసుకున్న ఒప్పందం పై మాట్లాడాలన్నారు. అటు కాంగ్రెస్ ఢిల్లీ పెద్దలకు, ఇటు రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబానికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మధ్యవర్తిత్వం చేస్తూ కాపాడుతుంది నిజం కాదా.. కాంగ్రెస్ ఇప్పటి వరకు బీఆర్‌ఎస్‌పైన ఈడీ విచారణ, సీబీఐ విచారణకు ఎందుకు ఆదేశాలు ఇవ్వడం లేదు. సీబీఐ విచారణ నేరుగా రాష్ట్రంలో చేయ డానికి వీలు లేదని జీవో తెచ్చింది బీఆర్‌ఎస్ కాదా అని ప్రశ్నించారు. బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ నా విరీద చేసిన వ్యాఖ్యలను ఖండిస్తు న్నా. ప్రజా సమస్యలపై బీజేపీ ఎన్నో పోరాటాలు చేసింది. శాసనసభలో నేను మాట్లాడిరది ప్రజలు విన్నారు. రాష్ట్రానికి సీబీఐ వచ్చే రోజు దగ్గర్లోనే ఉంది. ధరణి, కాళేశ్వరం, విద్యుత్‌లతో అనేక అంశాల్లో బీఆర్‌స్ చేసిన అవినీతి బయటకు రాబోతుంది. తెలంగాణలో కేంద్ర ప్రభుత్వం ప్రతి అంశాన్ని పరిశీలిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం అంగీకరిస్తే 24 గంటల్లో సీబీఐ దించుతాం. డ్రామా రావు డ్రామాలు ఆపితే బాగుంటుందని అంటూ మహేశ్వర్‌రెడ్డి దుయ్యబట్టారు. ఇటు రాష్ట్రంలో రేవంత్ రెడ్డి బావమరిది సృజన్ రెడ్డికి వేల కోట్ల రూపాయల కాంట్రాక్టులు అప్పగిస్తూ ప్రజా ధనం వృధా చేస్తున్నారని మండిపడ్డారు. దీనికి బీఆర్‌ఎస్, కాంగ్రెస్‌లు ఒకరిపై ఒకరు నిందలు వేసుకుంటున్నారన్నారు. ఇది ప్రాఫిట్ ఆఫ్ ఇంట్రెస్ట్ అవునా.. కదా అని ప్రశ్నించారు. కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ విషయంలో టెండర్లు అన్నీ రాఘవ కంపెనీకి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇచ్చారని.. ఇంకా కొన్ని మేఘ కంపెనీకి ఇచ్చా రని తెలిపారు. ఈ రెండు కంపెనీలకు నాలుగు వేల ఐదు వందల కోట్ల రూపాయల వరకు కాంట్రాక్ట్ వర్క్‌లు ఇచ్చారన్నారు. ఇలా విచ్చల విడిగా కాంట్రాక్టులు ఇచ్చుకుంటూ పోతున్న పొంగులేటిని ప్రభుత్వం తక్షణమే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఆయన గంట పాటు మంత్రిగా కొనసాగే అర్హత లేదన్నారు.

# కొనసాగనున్న కాళేశ్వరం విచారణ

**హైదరాబాద్, సెప్టెంబర్ 23:** కాళేశ్వరం ఎత్తిపోతల్లోని బ్యారేజీలపై న్యాయ విచారణ నిర్వహిస్తున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ మళ్లీ దర్యాప్తు కొనసాగించనుంది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టల నిర్మాణంలో పనిచేసిన ఇంజనీర్లను శనివారం వరకు విచారించనుంది. అప్పటి ఈఎన్సీలను, ఉన్నతాధికారులను ప్రశ్నించనుంది. ఈ నేపథ్యంలో అన్ని నివేదికలు ఇవ్వాలని నీటి పారుదల శాఖను కమిషన్ ఆదేశించింది. బ్యారేజీల నిర్మాణానికి సంబంధించిన ప్లేస్‌మెంట్ రిజిస్టర్, ఎంబుక్‌లను కూడా తీసుకురావాలని కమిషన్ ఇంజినీర్లకు ఆదేశాలు జారీ చేసింది. ఈ విచారణలో కమిషన్‌ను తప్పుదోవ పట్టించినా, నేరపూరితంగా వ్యవహరించినా, వారిపై అవినీతి నిరోధక చట్టం కింద కేసులు నమోదు చేయాలని, భవిష్యత్‌లో పదోన్నతులు ఇవ్వవద్దని ప్రభుత్వానికి సిఫారసు చేసే యోచనలో ఉన్నట్లు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ వెల్లడించింది. తుది నివేదిక ఇవ్వాలని విజిలెన్స్ విభాగానికి ఆదేశాలు జారీ అయ్యాయి. కాళేశ్వరం నివేదిక ఆధారంగా కాగ్ అధికారుల నుంచి కూడా వివరాలు తీసుకోనున్నట్లు కమిషన్ తెలిపింది.

# కూల్చివేతలు ఆపండి

(మొదటిపేజీ తరువాయి)

6 వారాల్లోపు ఎఫ్‌టీఎల్ పరిధిని నిర్ధరించాలని హైకోర్టు ఆదేశించింది. అప్పటి వరకు అక్కడ ఎలాంటి కూల్చివేతలు చేపట్టబోమని జీహెచ్‌ఎంసీ తెలిపింది. రికార్డుల ప్రకారం దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్ 65 ఎకరాలు మాత్రమే ఉందని.. అధికారులు 160 ఎకరాలు అని చెప్పడం సరైందని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అక్టోబర్ 4న లేక్ ప్రొటెక్షన్ కమిటీ ముందు దుర్గం చెరువు పరిసర నివాసితులు హాజరు కావాలని కోర్ట్ తెలిపింది. అభ్యంతరాలను పరిగణలోకి తీసుకొని అక్టోబర్ 4 నుంచి 6వారాల లోపు తుది నోటిఫికేషన్ జారీ చేయాలని స్పష్టం చేసింది. ఈ మేరకు లేక్ ప్రొటెక్షన్ కమిటీకి హైకోర్టు ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ పరిణామంతో దుర్గం చెరువు పరిసర నివాసితులకు ఊరట దక్కింది. కాగా జెట్ స్పీడ్‌లో హైడ్రా బుల్డోజర్లు దూసుకెళ్తున్నాయి. జూన్ 26 నుంచి కూల్చివేతలు మొదలు పెట్టింది. ఇప్పటి వరకు 30 ప్రాంతాల్లో 300 ఆక్రమణలను కూల్చి వేసింది. ఆక్రమణలకు గురైన 120 ఎకరాలను ప్రభుత్వానికి అప్పగించింది. ఎఫ్టీఎల్, బఫర్ జోన్లను కబ్జా చేస్తూ బహుళ అంతస్తుల నిర్మాణాలపై ఫిర్యాదులు రావడంతో చెరువును హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలిస్తున్నారు. వెంటనే రంగంలోకి దిగి హైడ్రా సిబ్బంది కూల్చివేస్తు న్నారు. హై రీచ్ జా క్రషర్స్‌తో పాటు జేసీబీలతో, బుల్డోజర్లతో కూల్చి వేతలు చేపట్టారు. జీహెచ్‌ఎంసీతో పాటు ఓఆర్‌ఆర్ లోపల ఉన్న 27 మున్సిపాలిటీలు, 33 గ్రామాల్లో హైడ్రా దూకుడు పెంచింది. అవిరీన్ పూర్‌లో హైడ్రా బిగ్ ఆపరేషన్ చేపట్టింది. 17 గంటలపాటు నాన్ స్టాప్‌గా ఇళ్లులు, భవనాలు, అపార్టుమెట్లు కూల్చివేసింది. అలాగే ఓ హాస్పిటల్, రెండు అపార్ట్ మెంట్లు కూల్చివేసి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంది. పటేల్‌గుడాలో 16 విల్లాలు కూల్చివేసింది. సోమవారం కూల్చివేతలు కొనసాగాయి. అక్రమ నిర్మాణాలకు అనుకొని ఉన్న పక్క ఇళ్లకు డ్యామేజ్ కాకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. హైడ్రా 17 గంటలపాటు హైరిస్క్ ఆపరేషన్ కొనసాగించి రికార్డు క్రియేట్ చేసింది. నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో 2వారాలపాటు కూల్చివేతలకు తాత్కాలిక విరామం ప్రకటించిన హైడ్రా.. తిరిగి తన పనిని మొదలుపెట్టింది. చెరువులు, ప్రభుత్వ స్థలాల్లోని అక్రమ నిర్మాణాలపై మరోసారి కొరడా ఝళిపించింది. ఏకకాలంలో కూకట్‌పల్లిలో, అవిరీన్‌పూర్ మునిసిపాలిటీ లోని కిష్టారెడ్డిపేట, పటేల్‌గూడలో ప్రభుత్వ భూముల్లోని నిర్మాణాలను నేలమట్టం చేసింది. కూకట్‌పల్లి శాంతిన గర్‌లోని నల్లచెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధిలో నాలుగు ఎకరాల విస్తీర్ణంలో, కిష్టారెడ్డిపేటలోని ఎకరం పైగా, పటేల్‌గూడలోని మూడు ఎకరాలకుపైగా విస్తీర్ణంలోని నిర్మాణాలను కూల్చివేసింది. రెవెన్యూ, నీటి పారుదల, పట్టణ ప్రణాళిక విభాగం అధికారులతో కలిసి హైడ్రా బృందం కూల్చివేతలు చేపట్టింది. మూడు ప్రాంతాల్లోని 8 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఆక్రమణలు, భవనాలు తొలగించినట్టు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ తెలిపారు. అయితే తమ సామాన్లను కూడా తీసుకునే సమయం ఇవ్వకుండా నిర్మాణాలు నేలమట్టం చేశారని బాధితులు లబోదిబోమన్నారు.

# సన్నాలు, దొడ్డు వడ్లకు వేర్వేరుగా కొనుగోలు కేంద్రాలు




**హైదరాబాద్, సెప్టెంబర్ 23 :** సన్నాలు, దొడ్డు వడ్లకు వేర్వేరుగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయ నున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. ఖరీఫ్ సీజన్‌లో 60.39 లక్షల ఎకరాల్లో వరి పంట సాగు చేశారని, 146.28 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నట్లు మంత్రి చెప్పారు. 40 మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వలకు గోదాములను ఏర్పాటు చేయ నున్నట్లు తెలిపారు. ఖరీఫ్ నుంచి సన్నాలకు రూ.500 బోనస్ ఇవ్వనున్నట్లు వెల్లడిరచారు. సరిహద్దు రాష్ట్రాల నుంచి వచ్చే ధాన్యం కొనుగోలు చేస్తే చర్యలు కఠినంగా ఉంటాయని మిల్లర్లను హెచ్చరించా రు. ధాన్యం కొనుగోలుపై పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులతో సవిరీక్ష నిర్వహించారు. డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో జరిగిన ఈ సవిరీక్షలో.. 2024-25 వానా కాలం మార్కె టింగ్ సీజన్ కార్యాచరణపై విస్తృతంగా చర్చిం చారు. ఈ సమావేశానికి పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్, అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి గింజా కొనుగోలు చేస్తుందన్నారు. అందుకు 7,139 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు.

# బంగారం ధరలు మరింత పైపైకి

**మరింత దిగజారిన రూపాయి విలువ**

**ముంబై, సెప్టెంబర్ 23 :** రూపాయి విలువ మరింత దిగజారింది. బంగారం ధరలు పైపైకి పోతున్నాయి. దీంతో మన ఆర్థిక వ్యవస్థలో కొంత ఒడిదుడుకులు తప్పేలా లేవు. విదేశీ మారక నిల్వలపై దీని ప్రభావం పడనుందని నిపుణులు చెబుతున్నారు. అలాగే దిగుమతులపైనా ప్రభావం ఉంటుందని అంటున్నారు. వంటనూనెల ధరలు అమాంతంగా పెరగడంతో ఇప్పుడు సామాన్యులపై మళ్లీ భారం పడుతోంది. ధరల అదుపులో మోడీ ప్రభుత్వం పూర్తిగా విఫలం అవుతోంది. పుంకాలు తగ్గించినా బంగారం, వెండి ధరల పరుగులు ఆగడం లేదు. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల పెంపు నేపథ్యంలో రూపాయి పతనం కొనసాగుతోంది. రూపాయి విలువ మరింత దిగజారింది. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా డాలరుతో పోల్చితే 83.53కు పెరిగింది. ఉక్రెయిన్‌లో మళ్లీ ఉద్రిక్తతలు పెరగడం, ద్రవ్యోల్బణం కట్టడి లక్ష్యంగా వేర్వేరు దేశాల కేంద్ర బ్యాంకులు వడ్డీ రేట్లు పెంచుతున్న నేపథ్యంలో.. సురక్షిత పెట్టుబడుల వైపే మదుపర్లు మొగ్గుచూపుతున్నారు. డాలరుపై పెట్టుబడులే భద్రమని వారు భావిస్తున్నారు. ఫలితంగా అమెరికన్ కరెన్సీ క్రమంగా బలపడుతోంది.అమెరికా ఫెడరల్ రిజర్వ్ ముమ్ముందు కూడా వడ్డీ రేట్ల పెంపు ఉంటుందని స్పష్టమైన సంకేతాలిచ్చింది. ఈ పరిణామాల మధ్య మదుపర్లు లాభాలు బాగుంటాయనే ఆశతో అమెరికా మార్కెట్ల వైపు మొగ్గుచూపుతుండగా.. ఆ దేశ కరెన్సీ పుంజుకుంటోంది. రూపాయి ఒత్తిడికి గురవుతోంది. సాధారణంగా రూపాయి పతనాన్ని ఎదుర్కొనేందుకు రిజర్వు బ్యాంకు జోక్యం చేసుకుంటుంది. డాలర్ల విక్రయం ద్వారా రూపాయి మరింత క్షీణించకుండా అడ్డుకునే ప్రయత్నం చేస్తుంది. అయితే.. విదేశీ మారక నిల్వలు భారీగా తగ్గిన నేపథ్యంలో ఆర్‌బీఐ ఏం చేస్తుందనేది ఆసక్తికరంగా మారింది. రూపాయి క్షీణత వల్ల సామాన్యుడి బతుకు భారమవుతుంది. ద్రవ్యోల్బణం పెరుగుతుంది. వస్తు సేవలకు అధికంగా చెల్లించాల్సి వస్తుంది. విదేశాల నుంచి దిగుమతయ్యే వంటనూనె, పప్పుదినుసులకూ అధిక ధరలు చెల్లించాలి. అంతర్జాతీయ వ్యాపారం డాలర్లలోనే జరుగుతుంది కాబట్టి, సరఫరా చేసిన దేశానికి వాటిల్లోనే చెల్లించాలి. రూపాయి విలువ క్షీణిస్తే డాలర్ల కోసం ఎక్కువ వెచ్చించాల్సి వస్తుంది. ముడి సరకుల్లో అత్యధిక భాగం దిగుమతి చేసుకునే పరిశ్రమలు కరెన్సీ విలువ క్షీణత వల్ల దెబ్బతింటాయి. ఇతర దేశాలకు విహారయాత్రలకు వెళ్లాలంటే అధికంగా ఖర్చవుతుంది. విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసించే విద్యార్థులపై కూడా భారం పెరుగుతుంది. తమ వస్తువులను, సేవలను ఇతర దేశాలకు ఎగుమతి చేసే రంగాలు కరెన్సీ విలువ క్షీణత వల్ల లబ్ధి పొందుతాయి. ముఖ్యంగా భారత ఐటీ, ఫార్మా రంగాలకు ఈ పరిస్థితి వల్ల ప్రయోజనం చేకూరుతుంది. డాలరుకు ఎక్కువ రూపాయలు అందుతాయి కాబట్టి రూపాయి క్షీణత వల్ల ప్రవాస భారతీయ కుటుంబాలు లాభపడతాయి. పెరుగుట.. విరుగుట కొరకే అన్న సామెత బంగారానికి మాత్రం వర్తించడం లేదు. ఎంత పెరిగినా తగ్గేది మాత్రం కొంతే. బంగారం, వెండి ధరల్లో హెచ్చుతగ్గులు సర్వసాధారణం. కానీ తగ్గినప్పుడు చాలా హ్యాపీ అనిపిస్తుంది. అయితే తగ్గిన దానికి డబుల్ పెరిగిందో చాలా ఇబ్బందికరంగా అనిపిస్తుంది. ప్రస్తుతం అదే జరిగింది. బంగారం తగ్గిందనుకుని సంతోషించే లోపు తగ్గినదానికి డబుల్ పెరిగింది. అమెరికాలో, భవిష్యత్ వడ్డీ రేట్ల కోతలను దృష్టిలో పెట్టుకుని ఇన్వెస్టర్లు బంగారాన్ని ఎక్కువగా కొంటున్నారు, దీంతో అంతర్జాతీయ మార్కెట్‌లో గోల్డ్ రేటు హై రేంజ్‌లో ఉంది. ప్రస్తుతం, ఔన్స్ (28.35 గ్రాములు) బంగారం ధర 2,654 డాలర్ల వద్ద ఉంది. మన దేశంలో, 10 గ్రాముల స్వచ్ఛమైన పసిడి (24 కేరెట్లు) ధర 220 రూపాయలు, ఆర్నమెంట్ గోల్డ్ (22 కేరెట్లు) ధర 200 రూపాయలు, 18 కేరెట్ల బంగారం రేటు 160 రూపాయల చొప్పున పెరిగాయి. వెండి రేటులో ఎలాంటి మార్పు లేదు. మార్కెట్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 76,150 వద్దకు; 22 క్యారెట్ల బంగారం ధర 69,800 వద్దకు; 18 క్యారెట్ల బంగారం ధర 57,110 వద్దకు చేరింది. కిలో వెండి ధర హైదరాబాద్ మార్కెట్‌లో 98,000 గా ఉంది.



# చైల్డ్ పోర్నోగ్రఫీ ముమ్మాటికీ నేరమే

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23 :** చైల్డ్ పోర్నోగ్రఫీ ముమ్మాటికీ నేరమేనని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. దీనిని చూడటం నేరం కాదని మద్రాసు హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు సోమవారం తీర్పు వెలువరించింది. చైల్డ్ పోర్నోగ్రఫీ చూడటం, ఆ వీడియోలను డౌన్‌లోడ్ చేసుకోవడం పోక్సో చట్టం కింద నేరమేనని వెల్లడించింది. ఈమేరకు మద్రాసు హైకోర్టు ఇచ్చిన తీర్పును అత్యున్నత న్యాయస్థానం పక్కనబెట్టింది. ఇలాంటి తీర్పునిచ్చి హైకోర్టు ఘోరమైన తప్పిదం చేసిందని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా కేంద్రానికి పలు సూచనలు చేసింది. పోక్సో చట్టంలో 'చైల్డ్ పోర్నోగ్రఫీ అనే పదాన్ని 'చైల్డ్ సెక్సువల్ ఎక్స్‌ప్లాయిటేటివ్ అండ్ అబ్యూసివ్ మెటీరియల్' అనే పదంతో మారుస్తూ పోక్సో చట్టానికి సవరణలు చేయాలని పార్లమెంట్‌కు తెలిపింది. ఆ సవరణలు అమల్లోకి వచ్చేవరకు దీనిపై ఆర్డినెన్స్ జారీ చేసుకోవచ్చని తెలిపింది. ఇకపై కోర్టులు 'చైల్డ్ పోర్నోగ్రఫీ' పదాన్ని ఉపయోగించవద్దని ఆదే శించింది. చైల్డ్ పోర్నోగ్రఫీని డౌన్‌లోడ్ చేసు కున్నాడని ఆరోపణలు ఎదుర్కొంటున్న యువకుడిపై క్రిమినల్ చర్యలను నిలిపివేస్తూ జనవరి 11న మద్రాసు హైకోర్టు ఆదేశాలిచ్చింది. పోక్సో, ఐటీ చట్టాల ప్రకారం.. చైల్డ్ పోర్నోగ్రఫీని చూడటం తప్పేమీ కాదంటూ ఆ సందర్భంగా వ్యాఖ్యానించింది. ఆరోపణలు ఎదుర్కొంటున్న 28 ఏళ్ల యువకుడు వీడియోలు చూడటం తప్ప ఏమీ చేయలేదని, వాటిని ఇతరులకూ పంపలేదని పేర్కొంది. పోర్నోగ్రఫీకి అలవాటుపడిన యువతను శిక్షించడం కన్నా వారిని సరైన మార్గం వైపు నడిపించడంపై దృష్టి పెట్టాలని అభిప్రాయపడింది. ఈ తీర్పుపై పలు ఎన్జీవోలు, చిన్నారుల సంక్షేమ సంఘాలు సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశాయి. వీటిపై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయ స్థానం.. హైకోర్టు తీర్పును తోసిపుచ్చింది. సదరు యువకడిపై క్రిమినల్ చర్యలను పునరుద్ధరించింది.

# మహిళపై ఉపాధ్యాయుడి లైంగికదాడికి యత్నం

**ప్రజానావ, జమ్మికుంట :** జమ్మికుంటలో ఓ మహిళపై అత్యాచార యత్నానికి పాల్పడిన ఉపాధ్యాయుడి బాగోతం బహి ర్గతమైంది. తన ఇంట్లో అద్దెకు ఉంటున్న మహిళపై అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. బాధితురాలు ఆ కీచకుడికి చెర నుండి తప్పించుకుని బంధువులతో కలి సి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఇంతవరకు బాధితురాలి వ్యధ కనిపిస్తున్నా.. ఠాణాకు చేరిన వ్యవహారం కొన్ని గంటల్లోనే తారుమారు అయ్యింది. పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధిత కుటుంబ సభ్యుల ద్వారా వాట్సప్ గ్రూపు లో ఓ పోస్ట్ రిలీజ్ చేశారు. కాసేపట్లోనే ఆ వీడియోను డిలీట్ చేపించారు. పోలీసుల జోక్యంతో నిందితుడికి మద్దతుగా సెటిల్మెంట్ జరిగినట్లు జమ్మికుంటలో ప్రచారం జోరందుకుంది. పట్టణంలో హాట్ టాపిక్ గా మారిన ఉపాధ్యాయుడి అత్యాచార ఘటనపై ఖాకీ వర్గాల్లోనే గుసగుసలు గుప్పుమంటున్నాయి.

**అసలేం జరిగింది...**

జమ్మికుంట పట్టణ పరిధిలోని హౌసింగ్ బోర్డు కాలనికి చెందిన ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడి ఇంట్లో కొంత కాలంగా ఓ దంపతులు ఇద్దరు అద్దెకు ఉంటున్నారు. ఆదివారం కుటుంబ సభ్యులు ఇంట్లో లేని సమయంలో తన ఇంట్లో అద్దెకు ఉంటున్న మహిళపై అత్యాచార యత్నానికి ఒడిగట్టాడు. ఊహించని ఘటనతో ఆ మహిళ ఒక్కసారిగా భయాందోళనకు గురైంది. తీవ్ర ప్రయత్నంతో ఎలాగోలా అతడి చెర నిండి బయట పడి 100 డయల్ చేసింది. పోలీసులు వచ్చేసరికి సదరు ఉపాధ్యాయుడు పరారయ్యాడు. దీంతో బాధిత మహిళ తన కుటుంబ సభ్యులతో కలిసి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసింది. సోమవారం నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు ఎలాంటి కేసు లేకుండానే కథను సుఖాంతం చేసేశారు. మహిళ పక్షాన నిలిచి న్యాయం చేయాల్సిన పోలీసులు పలువురి పెద్ద మనుషుల సహకారంతో సెటిల్మెంట్‌తో కేసును నీరుగార్చరన్న ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. పిర్యాదు ఇచ్చిన బాధిత కుటుంబ సభ్యులను స్టేషన్ కు పిలిపించి తమదైన శైలిలో భయ భ్రాంతులకు గురిచేశారు. దీంతో వారు ఇద్దరు కేసు వెనక్కి తీసుకుంటున్నట్లు చెప్పిన మాటలను పోలీసులు స్వయంగా వీడియో తీసి గ్రూపులో పోస్ట్ చేశారు. ఇది పెట్టిన కొద్ది నిమిషాల వ్యవధిలోనే ఆ వీడియో డిలీట్ చేయడం చర్చనీయాంశంగా మారింది. ఈ విషయంలో భారీ మొత్తంలో డబ్బులు చేతులు మారినట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**జిల్లా పోలీస్ బాస్ ఆరా..!**

మహిళపై అత్యాచార యత్నం కేసుపై జిల్లా పోలీస్ కమిషనర్ ఆరా తీసినట్లు సమాచారం. జిల్లాలో శాంతి భద్రతల విషయంలో.. పోలీసు వ్యవస్థలో తనదైన మార్క్ ఏర్పాటు చేసుకున్న పోలీస్ బాస్ దృష్టిలో ఈ సంఘటన వెళ్లిందా? లేదా? అంటూ చర్చ జరుగుతోంది. ఈ ఘటనలో ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో అన్న అంశం చర్చనీయాంశంగా మారింది.

# గుజరాత్‌లో దారుణ ఘటన

**ఆరేండ్ల బాలికపై ప్రిన్సిపాల్ లైంగికదాడికి యత్నం**

**ప్రతిఘటించడంతో గొంతునులిమి హత్య**

**నిందితుడి రిమాండ్**

**గాంధీనగర్, సెప్టెంబర్ 23 :** గుజరాత్‌లో మరో దారుణం వెలుగు చూసింది.స్కూల్ ప్రిన్సిపల్ చేతిలో బాలిక హత్యకు గురైంది. కారులో విద్యార్థినిపై ప్రిన్సిపాల్ అత్యాచార చేయడానికి ప్రయత్నించడం తో బాలిక ప్రతిఘటించింది. ఈ క్రమంలో బాలిక గొంతు నులిమి చంపేసి అనంతరం మృతదేహాన్ని స్కూల్ వెనుక పడేసిన సంఘటన గుజరాత్ రాష్ట్రం దాహోద్ జిల్లా సింగ్వాద్‌లో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం?. గోవింద్ నాథ్ అనే పంతులు ఓ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడి గా పని చేస్తున్నాడు. 10.20 నిమిషాలకు గోవింద్ తన కారులో స్కూల్ కు వెళ్తుండగా బాలికను(6) తీసుకెళ్లాలని ప్రిన్సిపాల్‌ను తల్లి బతిమాలింది. దీంతో ఆరేళ్ల బాలికను కారులో ఎక్కించుకున్నాడు. మార్గం మధ్యలో బాలికపై ప్రిన్సిపాల్ అత్యాచారం చేయడానికి ప్రయత్నిస్తుండగా విద్యార్థిని ప్రతిఘటించింది. ఈ విషయం బయటకు తెలిస్తే తన పరువు పోతుందని వెంటనే బాలిక గొంతునులిమి చంపేశాడు. బాలిక మృతదేహాన్ని కారులో డిక్కీలో పడేసిన అనంతరం స్కూల్ కు వెళ్లాడు. ఎవరు లేని సమయంలో కారు డిక్కీలో నుంచి మృతదేహాన్ని బయటకు తీసి స్కూల్ వెనుక బాగంలో పడేశాడు. స్కూల్ బ్యాగ్, చెప్పులు తరగతి గదిలో పడేశాడు. సాయంత్రం కూతురు ఇంటికి రాకపోవడంతో గ్రామంలో తల్లిదండ్రులు వెతికారు. పాఠశాల ఆవరణంలో వెతకగా స్కూల్ వెనుకభాగంలో బాలిక మృతదేహం కనిపించింది. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి ప్రిన్సిపాల్‌ను గోవింద్‌నాథ్‌ను అదుపులోకి తీసుకొని ప్రశ్నించారు. తానే చంపినట్లు ఒప్పుకోవడంతో అతడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
మంగళవారం
24 సెప్టెంబర్ 2024


## శ్రీలంక అధ్యక్షుడిగా దిసానాయకే ప్రమాణం

**కొలంబో,సెప్టెంబర్23 :** శ్రీలంకలో నూతనంగా ఎన్నుకైన అధ్యక్షుడు దిసానాయకే సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. మార్క్సిస్ట్ పార్టీ లీడర్ అనుర కుమార దిసానాయకే ఆ దేశ అధ్యక్షుడిగా పగ్గాలు చేపట్టారు. సెప్టెంబర్ 21న జరిగిన ఎన్నికల్లో మార్క్సిస్టులీనింగ్ నేషనల్ పీపుల్స్ పవర్ కూటమి అధినేతగా పోటీ చేసిన 55 ఏళ్ల దిసానాయకే మాజీ అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘేను ఓడిరచాడు. శ్రీలంక ఆర్థిక సంక్షోభాన్ని ఒంటరిగా పరిష్కరించు కోలేదని దిసానాయకే అన్నారు. ప్రమాణస్వీకరారం అనంతరం ఆయన మాట్లాడుతూ.. నేను మాంత్రికు డిని కాదు.. సాధారణ పౌరుడిని అని ముందే చెప్పాను. ఈ దేశాన్ని ఉద్ధరించడానికి విజ్ఞానం, నైపుణ్యాలు ఉన్నవారిని సేకరించడమే నా లక్ష్యం.’ అని అన్నారు. భారత్, మాల్దీవ్ దేశాలకు చెందిన నాయకులు సోమవారం దిసానాయకేకు అభినందనలు తెలిపారు. 2000లో తొలిసారిగా పార్లమెంటుకు ఎన్నికైన దిసానాయకే అప్పటి అధ్యక్షురాలు చంద్రికా కుమారతుంగ ఆధ్వర్యంలో వ్యవసాయం, నీటిపారు దల శాఖ మంత్రిగా కొంతకాలం పనిచేశారు. 2019 లో తొలిసారి అధ్యక్ష పదవికి పోటీ చేసి రాజపక్సే చేతిలో ఓడిపోయారు. మళ్లీ 2024లో రణిల్ విక్రమసింఘేపై అధ్యక్ష పోటీలో గెలిచారు. శ్రీలంక దేశంలో 2022 సంవత్సరంలో ఆహారాలు, మందు లు, వంటగ్యాస్, ఇంధనం వంటి నిత్యావసరాల కొరత ఏర్పడిరది. తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని శ్రీలంక ఎదుర్కొంది.



# ఎమ్మెల్యే సునీతలక్ష్మారెడ్డి ఇంటిపై దాడి

- కాంగ్రెస్ తొత్తులుగా పోలీసులు
- ఎపి తరహాలో వారికి శిక్షలు తప్పవు
- హరీష్ రావు తీవ్ర హెచ్చరికలు

**రాష్ట్రంలో ప్రజా పాలన కాదు.. గూండా రాజ్యం నడుస్తుందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల హక్కులను పూర్తిగా కాలరా స్తుందని మండిపడ్డారు. నర్సాపూర్ గోమారంలోని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి నివాసం లో మాజీ మంత్రి హరీష్ రావు విరీడియాతో మాట్లాడారు. సీనియర్ శాసనసభ్యులు, మాజీ మంత్రి సునీత లక్ష్మారెడ్డి ఇంటి విరీద కాంగ్రెస్ గూండాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు. మొన్న సిద్దిపేటలో నా కార్యాలయం విరీద దాడి కావచ్చు, హైదరాబాద్‌లో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటి విరీద దాడి కావచ్చు, నిన్న సునీత లక్ష్మారెడ్డి ఇంటి విరీద దాడి కావచ్చు, రాష్ట్రంలో గూండాయిజం రాజ్యాన్ని తలపించే విధంగా పరిపాలన సాగుతుంది అని హరీశ్ రావు తెలిపారు.తెలంగాణకున్న మంచి పేరును మంటగలిపి.. ఈరోజు బీహార్‌లాగా తెలంగాణను మారుస్తున్నారని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.**



**హైదరాబాద్, సెప్టెంబర్ 23 :** కాంగ్రెస్ ప్రభుత్వానికి కొందరు పోలీస్ అధికారులు తొత్తులుగా వ్యవహరిస్తున్నారని.. ఏపీ తరహా పరిణామాలు ఎదుర్కోవటానికి పోలీసులు సిద్ధంగా ఉండా లంటూ మాజీ మంత్రి హరీష్ రావు హెచ్చరిం చారు. మాజీ మంత్రి సునీతా లక్ష్మారెడ్డి ఇంటిపై దాడి ఘటనకు సంబంధించి మాజీ మంత్రి హరీష్‌రావు స్పందించారు. ఈ సందర్భంగా ఏపీ పోలీస్‌శాఖలో జరిగిన పరిణామాలను మాజీ మంత్రి గుర్తుచేశారు. సోమవారం మీడియాతో మాట్లాడిన హరీష్‌రావు.. పోలీసులకు వార్నింగ్ ఇచ్చారు. ఏపీలో ఏమైందో పోలీస్ అధికారులు గుర్తుంచుకోవాలన్నారు. చట్టాలకు లోబడి మాత్రమే పోలీసులు పనిచేయాలని హితవుప లికారు. బీఆర్ఎస్ క్యాడర్‌పై అక్రమ కేసులు పెడితే సహించేది లేదన్నారు. కొందరు పోలీసు అధికారాలు తీరు మార్చుకోవాలన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి (అఓ ఖీ।లజీనిబిఠ ఖీ।టటా) హయాంలో గుండాయిజం పెరిగిపోయిందన్నా రు. అత్యాచారాలు నిత్యకృత్యంగా మారాయని తెలిపారు. తొమ్మిది నెలల కాలంలో 2 వేల అత్యాచారాలు జరిగాయన్నారు. మాజీ మంత్రి సునీతా లక్ష్మారెడ్డి ఇంటి మీదకు వెళ్ళి దాడి చేయటం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. సునీతా లక్ష్మారెడ్డి ఇంటిపై దాడి చేసిన వారిపై కేసులు పెట్టాలని డీజీపీని డిమాండ్ చేస్తున్నట్లు మాజీ మంత్రి పేర్కొన్నారు. పార్టీ ఫిరాయింపుల పై హరీష్ మాట్లాడుతూ.. ఇప్పటికైనా ఫిరాయిం పులపై కాంగ్రెస్ బుకాయింపులు మానుకోవాల న్నారు. అబద్ధం అతికేటట్లు ఉండాలని మంత్రి శ్రీధర్ బాబు తెలుసుకోవాలని హితవుపలికారు. ఫిరాయింపులపై మంత్రి శ్రీధర్‌బాబు తెలివితేట లు ప్రదర్శిస్తున్నారన్నారు. మర్యాదపూర్వకంగా అయితే సీఎంను పార్టీ మీటింగ్‌లో కలుస్తారా? అని ప్రశ్నించారు. అరికెపూడి గాంధీ సొంత నియోజకవర్గానికి సీఎం వస్తే.. ప్రకాష్ గౌడ్ ఎందుకొచ్చినట్లు అని అడిగారు. కాంగ్రెస్ నీతిని ప్రజలు గమనిస్తున్నారని. ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ కు శిక్ష తప్పదని హరీష్‌రావు హెచ్చరించారు.

# ఖమ్మంలో పంటలు ఎండుతున్న కానరాదా?

- కృష్ణాలో నీళ్లున్నా.. ఎందుకు ఇవ్వడం లేదు
- గండ్లు పూడ్చడంలో నిర్లక్ష్యం ఎందుకు
- ముగ్గురు మంత్రులు ఉన్నా ఫలితం లేదు
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు




**హైదరాబాద్, సెప్టెంబర్ 23 :** ఉమ్మడి ఖమ్మం జిల్లాల్లో పంటలు దెబ్బతింటున్నా, ఎండిపోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ వైఫల్యం వల్ల ఎండిపోతున్న పంట పొలాలపై మాజీ మంత్రి హరీష్ రావు తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు.తలాపున సముద్రం ఉన్న చేప పిల్లలు నీటికి ఏడ్చినట్టు ఉందని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హరీశ్‌రావు విమర్శించారు. ఖమ్మం జిల్లాలో పంటలు ఎండిపోతున్నాయి. 22 రోజులైన కాల్వకు గండి పూడ్చడం చేతకాగ.. రైతుల పొలాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎండపెడుతుందన్నారు. పాలేరు, ఖమ్మం, వైరా, సత్తుపల్లి, మధిర నియోజకవర్గాల్లోని రైతులు ఎన్ఎస్పీ ఆఫీసులను ముట్టడిస్తున్నారు. పార్టీలకతీతంగా ధర్నా చేస్తున్న ప్రభుత్వం నిద్రపోతున్నదని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. 9 మంది ఎమ్మెల్యేలను గెలిపిస్తే.. 3 లక్షల ఎకరాల పంటలు ఎండబెడుతారా.. అని కాంగ్రెస్ సర్కార్‌పై హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. ఒకవైపు కృష్ణా నది నిండు కుండలా ఉన్నప్పటికీ.. పంటలన్నీ ఎండిపోతున్నాయని తెలిపారు. కాంగ్రెస్ సర్కార్‌కు కూల్చివేతలు తప్ప పూడ్చివేతలు రావా.. అని హరీశ్‌రావు నిలదీశారు. గతేడాది నీరు లేక పంటలు ఎండిపోయాయి. మరి ఈ ఏడాది పుష్కలంగా వర్షాలు పడినా కూడా కాంగ్రెస్ ప్రభుత్వం చేతికాని తనం వల్ల లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయాయని హరీశ్ రావు తెలిపారు. మంత్రులు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు గండి పడిన కాలువ పక్క నుంచే వెళ్తున్నారు. 22 రోజులైనా గండిపూడ్చాలని సోయిలేదా..ఆకాశాన్ని దించుతాం, సూర్యుడిని వంచుతాం అనే డైలాగులు కొడుతున్న రేవంత్ రెడ్డికి, జిల్లా మంత్రులకు కాల్వ గండి పూడ్చాడం చేతకాదా? అని నిలదీశారు. హైడ్రా పేరుతో పేదల ఇండ్లు కూలగొట్టడం వచ్చుగానీ.. రైతులకు నీరు ఇవ్వడం రాదా? కాంగ్రెస్‌కు రైతుల పట్ల జాలి, దయ లేదా..? అని నిలదీశారు. వరదల్లో కొట్టుకుపోయిన పంటలకు నష్టం పరిహారం ఇవ్వరా? కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు కన్నీళు తూడ్చడం కాదు.. కన్నీళ్లు పెట్టిస్తుంది. ఎకరాకు రూ. 25 వేలు సాయం చేయాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుంది. వరద నష్టం వల్ల సాగర్ పరివాహక ప్రాంతాల్లో వల్ల 60 వేల ఎకరాలు, కాంగ్రెస్ నిర్వాకం వల్ల లక్ష ఎకరాలు పోయినట్లు ప్రాథమిక అంచనాలో తేలిందన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ సర్కార్ నీరు ఇచ్చినా పంటలు చేతికొచ్చే పరిస్థితులు లేవు. ఆగస్టు 15వ తేదీ ముఖ్య మంత్రి రేవంత్ ఖమ్మం జిల్లాలో సీతారామా ప్రాజెక్టు ప్రారంభించి, సీఎం, మంత్రులు డైలాగులు కొట్టింద్రు. 70 రోజుల్లో ప్రాజెక్టును పూర్తి చేశామని గొప్పలు చెప్పుకున్నారు. మరి సీతారామా ప్రాజెక్టు ద్వారా దిగువన ఉన్న పాలేరుకు నీరు ఎందుకు ఇవ్వట్లేదు అని హరీశ రావు ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ తరుపున మేం ఖమ్మం జిల్లాకు వెళ్తాం.. రైతులకు మనోధైర్యం చెబుతాం అని హరీశ్‌రావు తెలిపారు. దాడులకు బీఆర్ఎస్ భయపడదు. వరద బాధితులను పరామర్శించేందుకు వెళ్తే మాపై దాడులు చేసింద్రు.. అధికారం ఎప్పుడు శాశ్వతం కాదు. పోలీసులు అతి ఉత్సాహం వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏం జరిగిందో మనం చూసాం. పోలీసు అధికారులు చట్టాలకు లోబడి పనిచేయాలి ప్రభుత్వాలకు లోబడి కాదు. ప్రభుత్వ వైఫల్యాలను డైవర్ట్ చేసేందుకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి హైడ్రాతో హైడ్రామా చేస్తుంద్రు. లక్షల ఎకరాల్లో పంట పొలాలు ఎండిపోతుంటే, లక్షల మంది చికెన్ గున్యా, డెంగీ వంటి విషజ్వరాలతో బాధపడుతున్నారు. ప్రభుత్వ వైఫల్యాలను డైవర్ట్ చేసేందుకు హైడ్రా పేరుతో రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు.

# గాంధీ ఆస్పత్రి వద్ద ఉద్రిక్తత

**బీఆర్ఎస్ బృందాన్ని అడ్డుకున్న పోలీసులు**
**ఆస్పత్రిలో వసతుల పరిశీలనకు వెళ్లిన టీమ్**
**పోలీసుల తీరుపై మండిపడ్డ బీఆర్ఎస్ నేత కేటీఆర్**

హైదరాబాద్, సెప్టెంబర్ 23 : హైదరాబాద్ గాంధీ దవాఖాన వద్ద తీవ్ర ఉద్రిక్తత ఏర్పడింది. దవాఖా నలో పరిస్థితులను అధ్యయనం చేయడానికి వెళ్లిన బీఆర్ఎస్ నిజనిర్ధారణ కమిటీ సభ్యులు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను పోలీసులు అరెస్టు చేశా రు. ఈ సందర్భంగా పోలీసులు, బీఆర్ఎస్ నాయకులకు మధ్య స్వల్ప తోపులాట చోటు చేసుకున్నది. మాజీ ఉపముఖ్యమంత్రి రాజయ్య తో పాటు మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, ఎమ్మెల్యేలు డాక్టర్ సంజయ్, మాగంటి గోపీనాథ్ ను పోలీసులు అదుపులోకి తీసుకుని అక్కడి నుంచి తరలించారు. పోలీసు వాహనాన్ని అడ్డు కునేందుకు బీఆర్ఎస్ కార్యకర్తలు ప్ర్రయత్నిం చారు. గాంధీ సహా రాష్ట్రంలోని ప్రభుత్వ దవా ఖానల అధ్వాన పరిస్థితిని అధ్యయనం చేసేం దుకు రాజయ్య నేతృత్వంలో బీఆర్ఎస్ నిజ నిర్ధారణ కమిటీని నియమించిన విషయం తెలిసిందే. సోమవారం నుంచి నిపుణులైన డాక్టర్లతో కూడిన త్రిసభ్య కమిటీ క్షేత్రస్థాయి పరిశీలన ప్రారంభించింది. ఇందులో భాగంగా గాంధీ దవాఖానను పరిశీలించాల్సి ఉన్నది. అయితే కమిటీ పర్యటనను కాంగ్రెస్ సర్కార్ అడ్డుకున్నది. రాజయ్య సహా కమిటీ సభ్యులైన మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, ఎమ్మెల్యే సంజయ్‌ను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. అనేక నిర్బంధాల నడుమ గాంధీ దవాఖానకు చేరుకున్న కమిటీ సభ్యులతోపాటు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను పోలీసులు అరెస్టు చేశారు. మరోవైపు జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో నుంచి బయటకు రాకుండా భారీగా పోలీసులు మోహరించారు. ఇదిలావుంటే గాంధీ ఆస్పత్రి వద్ద బీఆర్ఎస్ నేతలను అరెస్ట్ చేయడాన్ని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పంది స్తూ.. ప్రభుత్వాస్పత్రుల్లో ఉన్న పరిస్థితులను తెలుసుకు నేందుకు వెళ్లిన త్రిసభ్య కమిటీ సభ్యులను అరెస్ట్ చేయటమా.. అసలు ప్రభుత్వానికి ఎందుకంత భయం.. కమిటీ తన పని తాను చేసుకొని పోతే నిజం బయటపడుతుందనా.. అసమర్థ చేతగాని ప్రభుత్వం అసలు రంగు బయట పడుతుందనా అంటూ ట్వీట్ చేశారు..నిజంగా ప్రభుత్వం ఏమీ దాచటం లేదంటే బీఆర్ఎస్ నిజ నిర్ధారణ కమిటీని దర్యాప్తు చేయనివ్వండి. కమిటీ నివేదిక ద్వారా ప్రజలు పడుతున్న ఇబ్బందులు ప్రభుత్వా నికి తెలుస్తాయి. ప్రజారోగ్యాన్ని మరింత మెరుగు పర్చేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి ప్ర భుత్వానికి సూచనలు అందుతాయి. కానీ ముఖ్య మంత్రి మాత్రం అవేవి జరగవద్దన్న ఇగోతో వ్యవహరిస్తున్నాడు. తెలంగాణ ప్రజల జీవితాల తో సీఎం చెలగాటం ఆడుతున్నాడు. ఇలాంటి పిచ్చి పనులను సీఎం మానేయాలని విజ్ఞప్తి చేస్తు న్నా అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు. కాగా.. ప్రభుత్వ ఆస్పత్రుల్లో వాస్తవ పరిస్థితులను పరిశీలించేందుకు బీఆర్ఎస్ త్రీ మెన్ కమిటీని నియమించింది. ఈరోజు ఉదయం 10 గంటల కు గాంధీ ఆస్పత్రికి బీఆర్ఎస్ నేతలు తాటికొండ రాజయ్య, ఎమ్మెల్యే సంజయ్, మెతుకు ఆనంద్ వెళ్లాల్సింది. అయితే ముందుగానే అప్రమత్తమైన పోలీసులు కమిటీ మెంబర్స్‌ను హౌజ్ అరెస్ట్ చేశారు. తమను పోలీసులు అడ్డుకుంటున్నారని, హౌజ్ అరెస్టులు చేస్తున్నారని బీఆర్ఎస్ త్రిసభ్య కమిటీ సభ్యులు ఆరోపించారు. వికారాబాద్‌లో మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్‌ను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. త్రిసభ్య కమిటీలో ఆనంద్ సభ్యుడిగా ఉన్నారు. గాంధీ ఆసుపత్రికి వెళ్లనీ యకుండా ఆనంద్‌ను పోలీసులు ఇంట్లోనే ఉంచారు. విషయం తెలిసిన కార్యకర్తలు భారీగా ఆనంద్ ఇంటి వద్దకు చేరుకుంటున్నారు. ఇంట్లోకి పోలీసులు వెళ్లకుండా కార్యకర్తలు అడ్డంగా కూర్చున్నారు. మరోవైపు ఆనంద్ ఇంటి చుట్టూ పోలీసులు పహారాకాసారు.

# కేరళ యువకుడికి మంకీపాక్స్

(మొదటిపేజీ తరువాయి)

కేరళకు చెందిన యువకుడిలో గతవారం ఈ వ్యాధి నిర్ధరణ అయినట్లు కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. కేరళలోని మలప్పురానికి చెందిన 38 ఏళ్ల వ్యక్తి యూఏఈ నుంచి ఇటీవల వచ్చాడు. అతడిలో ఎంపాక్స్ లక్షణాలు కనిపించడంతో వైద్య పరీక్షలు నిర్వహించగా క్లేడ్ 1గా నిర్ధరణ అయ్యింది. ప్రపంచ 'ఆరోగ్య అత్యయిక స్థితి'కి దారితీసిన 'క్లేడ్ 1బీ' స్ట్రెయిన్‌గా దీన్ని గుర్తించారు. అయితే, ప్రస్తుతం అతడి ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉన్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి.

## ఉత్తర తెలంగాణ వర ప్రదాయిని కాళేశ్వరం

**అవగాహన లేకుండా మాట్లాడుతున్న కాంగ్రెస్ నేతలు .. ■ మాజీ ఎంపీ వినోద్ కుమార్ విమర్శలు**



**కరీంనగర్, సెప్టెంబర్23 :** ఉత్తర తెలంగాణ వర ప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టుపై ఇష్టమొచ్చి నట్లు మాట్లాడుతున్న కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులపై మాజీ బీఆర్ఎస్ ఎంపీ వినోద్ కుమార్ మండిపడ్డారు. ఏద్కెనా మాట్లాడే ముందు.. అవగాహనతో మాట్లాడాలని వినోద్ కుమార్ కాంగ్రెస్ నేతలకు సూచించారు. కరీంనగర్‌లో కౌశిక్ రెడ్డి తదితరు లతో కలసి ఆయన విరీడియాతో మాట్లాడారు. కాళేశ్వరం పై కాంగ్రెస్ మంత్రులు, నాయకులు అవగాహన రాహిత్యంతో మాట్లాడుతున్నారని వినోద్ కుమార్ మండి పడ్డారు. కాళేశ్వరం అంటే మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ళ బ్యారేజీలే అన్న అవగాహనతోనే కాంగ్రెస్ నాయకులు ఉన్నారని పొన్నం మాటల్లో తెలుస్తున్నదని వినోద్ కుమార్ పేర్కొన్నారు. ఇంతకంటే అవగాహనారాహిత్యం మరొకటి ఉండదు. కాళేశ్వరంలో నిర్మించిన వందలాది కాంపోనెంట్స్‌లో ఈ 3 బ్యారేజీలు కూడా ఉన్నాయి తప్ప అవే కాళేశ్వరం ప్రాజెక్టు కాదు. కాళేశ్వరం స్వరూపాన్ని పొన్నంకు, అతని సహచరులకు మరొసారి వివరించాల్సిన అవసరం ఉన్నదని వినోద్ కుమార్ తెలిపారు. బ్యారేజీలు, జలాశయాలు, గ్రావిటి కాలువలు, పైప్ లైన్లు, సొరంగాలు, భూగర్భ పంప్ హౌజ్ లు, సర్జ్ పూల్స్, విద్యుత్ సబ్ స్టేషన్లు, విద్యుత్ లైన్లు.. ఇవన్నీ కలిపితే ఒక ప్రాజెక్టు తయారవుతుందని వినోద్ కుమార్ స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు ప్రయోజనాలు 20 జిల్లాల్లో విస్తరించి ఉండడం, కొత్త ఆయకట్టు, స్థిరీకరణ కలుపు కొని మొత్తం 45 లక్షల ఎకరాలకు సాగునీరు అందిం చడం లక్ష్యమన్నారు. తాగునీటి అవసరాల కోసం 40 టీఎంసీలు, పారిశ్రామిక అవసరాల కోసం 16 టీఎంసీలు సరఫరా చేసే విధంగా ప్రాజెక్టుల రూపకల్పన జరిగిందన్నారు. కాంగ్రెస్ హయాంలో ప్రతిపాదించిన ప్రాణహిత ? చేవెళ్ల ప్రాజెక్టులో మొత్తం నీటి నిల్వ సామర్థ్యం 14 టీఎంసీలు మాత్రమే అని వినోద్ కుమార్ గుర్తు చేశారు. 160 టీఎంసీల నీటిని ఎత్తిపోసి ఎక్కడ నిల్వ చేసుకుంటా రని సీడబ్ల్యూసీ అభ్యంతరం వ్యక్తం చేసింది. విరీ ప్రాజెక్టులో నీటి అవసరాలకు, ప్రాజెక్టులో ప్రతిపాదించిన ఆన్‌లైన్ జలాశయాల నిల్వ సామర్థ్యానికి అసలు పొంతనే లేదని చెపుతూ ఆన్‌లైన్ జలాశయాల నిల్వ సామర్థ్యాన్ని పెంచుకోవాలని లేదా కృత్రిమ జలాశయాలు నిర్మించమని సలహా ఇచ్చింది. అందుకే కాళేశ్వరం ప్రాజెక్టులో నిల్వ సామర్థ్యాన్ని 141 టీఎంసీలకు పెంచుకోవడం జరిగిందని వినోద్ కుమార్ తెలిపారు.

# కల్తీనెయ్యిపై పెరుగుతున్న ఆందోళన

- సీబీఐ విచారణకు సర్వత్రా డిమాండ్
- ప్రభుత్వం వెంటనే అనుమతి ఇవ్వాలి
- అప్పుడే భక్తుల్లో నమ్మకం ఏర్పడగలదు



**అమరావతి, సెప్టెంబర్ 23 :** తిరుమల కల్తీ నెయ్యి వ్యవహారంతో ఇప్పుడు సీబీఐతో విచారణ జరిపించాలన్న డిమాండ్ పెరుగుతోంది. దేశవ్యాప్తంగా ఉన్న భక్తుల మనోభావాలను గౌరవించి రాష్ట్ర ప్రభుత్వం కూడా సీబీఐ విచారణకు వెంటనే అనుమతిచ్చి చిత్తశుద్ధిని చాటుకోవాలి. మాజీ సిఎం జగన్, ఆయన పరివారం ఈ వ్యవహారాన్ని రాజకీయ కోణంగా చూస్తూ చంద్రబాబుపై బురదజల్లడం ద్వారా, తమ తప్పులను కప్పి పుచ్చుకోవాలని చూస్తున్నారు. ఇంతకన్నా దారుణం మరోటి ఉండదు. జగన్ ప్రధానికి రాసిన లేఖ ద్వారా ఆయన కుయత్నాలు అర్థం చేసుకోవచ్చు. ఆయన సొంత చెల్లెలు, పిసిసి చీఫ్ షర్మిల కూడా భక్తుల మనోభావాలు దెబ్బతిన్నందున సిబిఐ విచారణ జరపాలని కోరుకుంటున్నారు. ఈ మేరకు గవర్నర్‌ను కలిసి వినతిపత్రం కూడా సమర్పించారు. గత ఐదేళ్లలో తిరుమలలో పరిస్థితి వికటించింద నడానికి ఇంతకన్నా నిదర్శనం అక్కర్లేదు. స్వామివారి సేవను విస్మరించి అప్పటి ముఖ్యమంత్రి సేవలో కింది నుంచి పై వరకూ తరించి పోయారు. తిరుమలకు ఉన్న విశిష్టతను మంటగలిపారు. టీటీడీలో పనిచేస్తున్న సిబ్బందిలో భయం, భక్తి సన్నగిల్లింది. అవినీతి స్వైర విహారం చేసింది. దేవుడి సన్నిధిలో అవినీతికి పాల్పడటం మహాపాతకం అన్న పాపభీతి కూడా లేకుండా పోయింది. తిరుమల కొండను సర్వ పాపాలకూ వేదికగా మార్చేశారు. దేవదేవుడిని భక్తి, నమ్మకంతో కాకుండా స్వార్థం కోసం వాడుకున్నారు. ఇంత కాలానికి పాపం పండింది. వినాశకాలే విపరీత బుద్ధి అన్నట్టుగా కల్తీ నెయ్యితో అసలు విషయం బయటపడింది. ఆవు నెయ్యి కల్తీ జరిగిన విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడిస్తే..దానివల్ల జరిగిన నష్టాన్ని గుర్తించి, భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా చూడాల్సిన జగన్,ఆయన భజయ బృందం ఎదురుదాడి విమర్శలు చేయడం వారి కుహనా రాజకీయాలకు పరాకాష్టగా చూడాలి. రోజాలాంటి వారు కూడా విమర్శలు చేస్తున్నారే తప్ప, దేవదేవుడికి అపచారం జరిగితే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం లేదు. వ్యవహారం బయటపడగానే దేశ విదేశాలకు చెందిన భక్తులు మండిపడ్డారు. ఆవు నెయ్యిలో పంది కొవ్వు నుంచి తీసిన నూనె కలిపారని నిర్ధారణ కావడంతో కేంద్ర ప్రభుత్వం కూడా ఉలిక్కిపడింది. ఇంతకాలంగా తాము జంతువుల కొవ్వుతో చేసిన నెయ్యితో తయారు చేయించిన లడ్డూలను తిన్నామా! అని భక్తులు తీవ్ర మానసిక ఆవేదన చెందారు. ఈ మహాపాతకానికి పాల్పడిన వారిని కఠినాతికఠినంగా శిక్షించాల్సిందే అన్న డిమాండ్ ప్రపంచవ్యాప్తంగా వస్తోంది. అందువల్ల సిబిఐ విచారణ జరగాల్సిందే. మార్కెట్ ధరలో సగం ధరకే నెయ్యి సరఫరా చేయడానికి ముందుకు వచ్చిన సంస్థలను ఆహ్వానించి.. వారికే టెండర్లను కట్టబెట్టిన వారందరినీ శిక్షించాలి. తిరుమల లడ్డూ విశిష్టతను, పవిత్రతను కాపాడలేకపోయిన ప్రతి ఒక్కరినీ ఇందులో దోషులుగా చేర్చాలి. ఈ వ్యవహారం వెనుక ఎవరున్నారు? వారికి కలిగిన ప్రయోజనం ఏమిటో కూడా నిగ్గు తేల్చాలి. కల్తీ నెయ్యి సరఫరా చేసిన కంపెనీని బ్లాక్ లిస్ట్ చేస్తున్నామని ప్రస్తుత ఈవో శ్యామలరావు చెప్పారు. బ్లాక్ లిస్ట్ చేయడం కాదు.. భక్తుల మనోభావాలతో ఆడుకున్న ఆ కంపెనీ యజమానిని కఠినంగా శిక్షించాల్సిందే. కల్తీ నెయ్యి వ్యవహారం వెలుగులోకి వచ్చిన తర్వాత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన వివరణ, చేస్తున్న వాదన అంతా వ్యవహారాన్ని పక్కదారి పట్టించేదిగా ఉంది. సూపర్ సిక్స్ హామీలు అమలు చేయాలని చంద్రబాబు ప్రభుత్వాన్ని ప్రజలు నిలదీస్తుండటంతో కల్తీ నెయ్యి వ్యవహారాన్ని తెరమీదకు తెచ్చారని ఆయన వాదించడం ద్వారా హిందువుల మనోభావాలను మరింత దెబ్బతీస్తున్నారు. శ్రీవారికి భక్తులు ఎప్పటి నుంచో సమర్పించిన కానుకల్లోని విలువైన వాటిని అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు తస్కరించుకుపోయారని, వాటిని కరకట్టపై ఉన్న ఆయన నివాసంలో దాచిపెట్టారని ఎంపీ విజయసాయిరెడ్డి అప్పట్లో తీవ్ర ఆరోపణలు చేసారు. మాజీ ప్రధానార్చకులు రమణదీక్షితులు వంటి వారు వంత పాడారు. ఇప్పుడు తత్వం బోధపడిన అదే రమణదీక్షితులు గత ఐదేళ్లుగా కొండపై జరిగిన అరాచకాలు అన్నీ ఇన్నీ కావని అంటున్నారు. రమణదీక్షితులు కూడా రాజకీయాల్లో తలదూర్చడం దారుణం కాక మరోటి కాదు. తిరుమల శ్రీవారు తనవద్ద జరుగుతున్న అపచారాలను ఇంతకాలం భరించారు. ఏదో ఒక రూపంలో బయటకు తీసుకుని వచ్చారు. అందువల్ల ప్రభుత్వం కూడా సిబిఐతో విచారణ చేయించి భక్తులకు నమ్మిక కలిగించాలి.



# ముఖ్యమంత్రి రేవంత్‌తో మహేశ్ దంపతుల భేటీ

## వరద బాధితులకు 50లక్షల చెక్కు అందచేత

**హైదరాబాద్, సెప్టెంబర్ 23 :** ముఖ్యమంత్రి సహాయనిధికి విరాళాలు అందతూనే ఉన్నాయి. తాజాగా సినీ నటుడు మహేష్ బాబు దంపతులు రూ.50 లక్షలు విరాళం అందజే సారు. కథానాయకుడు మహేశ్‌బాబు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. వరద బాధితుల సహాయార్థం ప్రకటించిన రూ.50లక్షల చెక్కును సీఎంకు అందజేశారు. దీనికి సంబం ధించిన ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. పొడవాటి జుత్తు, గడ్డంతో మహేశ్ న్యూలుక్ అభిమానులను ఆకట్టు కుంటోంది. తన తదుపరి చిత్రంలో ఆయన ఈ లుక్‌లో కనిపించనున్నారని సమాచారం. మహేశ్‌బాబు, రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కనుంది. భారతీయ చిత్ర పరిశ్రమలో ఇప్పటివరకూ చూడని సరికొత్త ప్రపంచాన్ని రాజమౌళి ఆవిష్కరించబోతున్నారని రచయిత విజయేంద్రప్రసాద్ గతంలో ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. అమెజాన్ అడవుల నేపథ్యంలో సాగే ఈ కథలో పలువురు విదేశీ నటులు కనిపించనున్నారు. భారతీయ భాషలతో పాటు, విదేశీ భాషల్లో నూ దీనిని అనువదించనున్నారు. దుర్గా ఆర్ట్స్‌పై కె.ఎల్. నారాయణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. దీనికి 'గరుడ' అనే టైటిల్‌ను అనుకుంటున్నట్లు టాక్. మహేశ్‌కు సంబంధించి మొత్తం ఎనిమిది లుక్స్‌ను జక్కన్న టీమ్ రెడీ చేసినట్లు టాక్.

# దిల్లీ నూతన సీఎంగా ఆతిశీ బాధ్యతలు


## కేజీవ్రాల్‌పై తనకున్న గౌరవాన్ని చాటుకున్న సిఎం
## సిఎం సీటు పక్కన సీటు వేసుకుని బాధ్యతలు



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23 :** దిల్లీ నూతన సీఎంగా ఆతిశీ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సమయంలో ఆమె ఆప్ అధినేత అరవింద్ కేజీవ్రాల్‌పై తనకున్న గౌరవాన్ని చాటుకున్నారు. ఆయన కోసం పక్కన కుర్చీని ఖాళీగా ఉంచి, తాను వేరే సీట్లో కూర్చొని బాధ్యతలు చేపట్టారు. దీనికి సంబంధించిన దృశ్యాలను ఆప్(ంంఖ) ఎక్స్(ట్విటర్) ఖాతాలో షేర్ చేసింది. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ రామాయణంలోని ఓ సందర్భా న్ని ప్రస్తావించారు. నాకు ప్రస్తుతం భరతుడికి ఎదురైన పరిస్థితే ఉంది. రాముడు వనవాసానికి వెళ్లినప్పుడు.. భరతుడు పాలించాల్సి వచ్చింది. సింహాసనంపై రాముడి పాదుక లు ఉంచి రాజ్యాన్ని ఏలాడు. ఈ కుర్చీ అరవింద్ కేజీవ్రా ల్‌ది. నాలుగు నెలల తర్వాత జరిగే ఎన్నికల్లో దిల్లీలో మళ్లీ ఆయన అధికారాన్ని చేపడతారని విశ్వసిస్తున్నాను. ఆయన తిరిగివచ్చేవరకు ఈ కుర్చీ ఇక్కడే ఉంటుందని ఆతిశీ అన్నా రు. మద్యం కుంభకోణం కేసులో ఆరోపణలు ఎదుర్కొని, జైలుకు వెళ్లి ఇటీవలే విడుదలై వచ్చిన ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజీవ్రాల్ సీఎం పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే తదుపరి ముఖ్యమంత్రిగా ఆతిశీ పేరును ప్రతిపాదించగా.. ఆప్ ఎమ్మెల్యేలంతా ఏకగ్రీ వంగా ఆమోదించారు. దీంతో ప్రభుత్వ ఏర్పాటుకు లెఫ్టినెం ట్ గవర్నర్ వీకే సక్సేనా అంగీకరించ డంతో..రెండు రోజుల క్రితం ప్రమాణస్వీకారం చేశారు. ఆమెతో పాటు తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన ముకేశ్ అహ్లావత్, గోపాల్‌రాయ్, ఇమ్రా న్ హుస్సేన్, కైలాశ్ గహ్లోత్, సౌరభ్ భరద్వాజ్ కేబినెట్ మంత్రులు ప్రమాణం చేశారు. దీనికిముందు ఆప్ నేత సౌరభ్ భరద్వాజ్ మాట్లాడుతూ..దిల్లీ ప్రజలు ఎన్నికల్లో తీర్పు ఇచ్చేవరకు తాను ముఖ్యమంత్రి కుర్చీపై కూర్చోనని కేజీవ్రాల్ అన్నారు. అయితే గత ఎన్నిల్లో ప్రజల తీర్పు మేరకు ఈ 5 సంవత్సరాల పాటు ఆ కుర్చీ ఆయనకే చెందుతుంది. వచ్చే ఎన్నికలు జరిగేవరకు మాలో ఒకరు కుర్చీలో కూర్చుంటారు. రాముడు లేనప్పుడు భరతుడు అయోధ్యను ఎలా పాలించాడో, మాలో ఒకరు దిల్లీకి సీఎంగా ఉంటారని వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే.

# హెచ్‌సిఏ టెండర్ ప్రక్రియపై విచారణ

## ఎంపి చామల కిరణ్ కుమార్ డిమాండ్




**హైదరాబాద్, సెప్టెంబర్ 23 :** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్‌లో టెండర్ పక్రియ, రవాణా సేవలు సహా ఇతర కాంట్రాక్టు వ్యవహారాలపై దర్యాప్తు జరపాలని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి విజిలెన్స్ అదనపు డీజీకి లేఖ రాశారు. క్యాటరింగ్, రవాణా సేవల కోసం టెండర్ పక్రియపై యాజమాన్యం ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటోందని ఆరోపించారు. ఇది అసోసియేషన్ పనితీరును ప్రభావితం చేస్తోందన్నారు. అపెక్స్ కౌన్సిల్‌తో సరైన సంప్రదింపులు లేకుండా నిర్ణయాధికారాలు కొంతమంది(అధ్యక్ష, సెక్రటరీ) వ్యక్తుల చేతుల్లోనే ఉన్నాయన్నారు. టెండర్ లేకుండా ఐపీఎల్ కాంట్రాక్టులు ఇవ్వడం వంటి నిర్ణయాలు హెచ్‌సీఏ ప్రతిష్ఠకు భంగం కలిగిస్తాయన్నారు. హెచ్‌సీఏలో న్యాయబద్ధత, జవాబుదారీతనాన్ని నిర్ధరించేందుకు అన్ని టెండర్లలో సరైన పక్రియను అనుసరించడం చాలా అవసరమని లేఖలో పేర్కొన్నారు. ఆదాయం, వ్యయానికి సంబంధించిన పారదర్శకత లేకపోవడం బాధాకరమన్నారు. దీంతోపాటు మ్యాచ్‌ల సమయంలో రద్దీని క్రమబద్ధీకరించేందుకు, భద్రతను మెరుగుపరచడానికి ఉప్పల్ స్టేడియంలో మల్టీలెవల్ పార్కింగ్ అవసరమన్నారు. ఈ విషయాలపై విచారణ ప్రారంభించి, హెచ్‌సీఏ సమగ్రతను పునరుద్ధరించడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన లేఖలో కోరారు.

# తిరుమల ఆలయంలో శాంతిహోమం

- పంచగవ్యాలతో శ్రీవారి ఆలయంలో ప్రోక్షణ
- ఒకరోజు హోమంతో అంతటా సంప్రోక్షణ
- స్వచ్ఛమైన నేతితోనే లడ్డూలు..ఇతర ప్రసాదాల తయారీ
- ఈవో శ్యామలరావు, ప్రధానార్చకుల వివరణ



**తిరుమల, సెప్టెంబర్ 23 :** శ్రీవారి ఆలయంలో జరిగిన దోషాలకు ప్రాయశ్చిత్తంగా శాంతి హోమం నిర్వహించారు. ఆలయంలోని అన్ని విభాగాల్లో ప్రోక్షణ కార్యక్రమాలు చేపట్టారు. తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడకంతో అపచారం జరిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం శ్రీవారి ఆలయంలో మహా శాంతియాగం చేపట్టారు. పూర్ణాహుతితో శాస్త్రోక్తంగా హోమం పూర్తి అయ్యింది. సోమవారం రోహిణి నక్షత్రం శ్రీవారికి ముహూర్త బలం కావడంతో ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు మహాశాంతి యాగాన్ని నిర్వహించారు. ఆలయంలోని యాగశాలలో ఆగమ పండితులు, అర్చకులు హోమం నిర్వహించారు. ముందుగా మహాశాంతి యాగం, వాస్తు హోమం నిర్వహణ జరిగింది. కాగా శ్రీవారికి నిర్వహించే ఆర్జితసేవలకు ఆటంకం కలగకుండా ఒక్కరోజు మాత్రమే యాగం నిర్వహించేలా ఆగమ పండితులు నిర్ణయించారు. ప్రస్తుతం మహాశాంతియాగం ముగియగా.. పంచగవ్యాలతో శ్రీవారి ఆలయంతో పాటు వకుళ మాత పోటు, లడ్డు పోటు, బూందీ పోటు, ప్రసాద విక్రయశాలల్లో అర్చకులు సంప్రోక్షణ చేపట్టారు. ఆలయంలో శాంతి హోమం, పంచగవ్య ప్రోక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమాల అనంతరం తితిదే ఈవో శ్యామలరావు, ఆలయ అర్చకులు మీడియాతో మాట్లాడారు. ఆలయంలోని అన్ని విభాగాల్లో ప్రోక్షణ కార్యక్రమాలు చేసినట్లు ఆలయ ప్రధానార్చకులు వేణుగోపాల దీక్షితులు తెలిపారు. స్వామివారికి మహానైవేద్యం పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రసాదాల తయారీ కేంద్రాల్లో ప్రోక్షణ చేస్తున్నామని అన్నారు. దోషం కలిగిందన్న భావన లేకుండా ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. చివరిగా పూర్ణాహుతి కార్యక్రమంతో అన్ని దోషాలు తొలగుతాయని తెలిపారు. భక్తులెవరూ ఆందోళన చెందవద్దన్నారు. ఇటీవల జరిగిన దోషాలు తొలగిపోవాలని శాంతి హోమం చేశాం. పవిత్రోత్సవాలకు ముందే నెయ్యి మార్చేశాం. లడ్డూ ప్రసాదం విషయంలో ఇకపై ఎలాంటి అనుమానాలొద్దు. పవిత్రోత్సవాల ముందు జరిగిన దోషం.. పవిత్రోత్సవాలతో పోయింది. మార్చిన నెయ్యితోనే ఆ తర్వాత ప్రసాదాలు తయారుచేశాం. తెలిసీ తెలియక జరిగిన దోషాలు శాంతిహోమం, ప్రోక్షణతో తొలగుతాయని వేణుగోపాల దీక్షితులు అన్నారు. తిరుమలలో కలకలం రేపిన కల్తీ నెయ్యి దోషాన్ని గత నెల ఆగస్టులో సంప్రోక్షణతో పోగొట్టామని, భక్తులు ఎవరూ ఆందోళన చెందవద్దని టీటీడీ కార్యనిర్వహణాధికారి శ్యామలరావు వెల్లడించారు. తిరుమల ఆలయంలో నిర్వహించే అనేక కార్యక్రమాల్లో తెలుసో తెలియక జరిగే దోష నివారణకు ప్రతి ఏడాది శ్రావణ మాసంలో పవిత్రోత్సవాలు నిర్వహిస్తాం. ఇందులో భాగంగా ఆగస్టులోనే ఆలయంలో అన్న ప్రసాదపోటు, లడ్డూ పోటులో సంప్రోక్షణ చేశాం. అందులోని కృష్ణస్వామి మూర్తులకు పవిత్రాలను సమర్పించాం. కల్తీ నెయ్యి వలన ఏమైనా దోషాలు ఉండుంటే కూడా తొలగిపోయాయి. అయినప్పటికీ భక్తుల్లో నెలకొన్న ఆందోళన దృష్ట్యా ఆగమశాస్త్ర పండితులు, పెద్దజియ్యంగార్లను సంప్రదించిన తర్వాత సీఎం చంద్రబాబు శ్రీవారి ఆలయంలో ఒకరోజు శాంతి హోమం నిర్వహిస్తే బాగుంటుందని సూచించారు. ఇందులో భాగంగా సోమవారం ఉదయం 6 నుంచి 10 గంటల వరకు శాంతిహోమం చేపట్టామని అన్నారు. శ్రీవారి ఆలయంలోని యాగబావి వద్ద యాగశాలలో, మూడు హోమగుండాలు (వాస్తు, సభ్యం, పౌండరీక) ఏర్పాటు చేసి శాస్త్రోక్తంగా నిర్వహించామని అన్నారు. అదేవిధంగా అన్ని ఆలయాల్లో పంచగవ్య ప్రోక్షణ చేపట్టామని ఈవో శ్యామలరావు వివరించారు.




# భక్తిలేని చోట.. పవిత్రత ఉండదు

## ఈశా ఫౌండేషన్ సంస్థాపకులు సద్గురు జగ్గీ వాసుదేవ్

**చెన్నై, సెప్టెంబర్ 23 :** తిరుపతి ప్రసాదంలో బీఫ్ టాలో ఉందన్న వార్త అసహ్యాన్ని కలిగించిందని ఈశా ఫౌండేషన్ సంస్థాపకులు సద్గురు జగ్గీ వాసుదేవ్ చెప్పారు. హిందూ దేవాలయం భక్తులచే నిర్వహించబడాలి కానీ ప్రభుత్వాల ఆధీనంలో ఉండకూడదన్నారు. ఈ సంఘటన అసహ్యకరమైనదని.. భక్తులకు ఇచ్చిన ప్రసాదంలో జంతు కొవ్వు కలిసి ఉండడం మహాపరాధంగా పేర్కొన్నారు. హిందూ దేవాలయాల పవిత్రతను కాపాడుకోవడానికి వాటిని భక్తులు ఆధీనంలో ఉంచాలని ఉద్ఘాటించారు. అందుకే భక్తులే ఆలయాలు నడిపాలని.. ప్రభుత్వాలు గుడులపై తమ పెత్తనాన్ని విడనాడాలని తామంతా కోరేదన్నారు. వివాదాన్ని ప్రస్తావిస్తూ, సద్గురు సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ ఎక్స్ లో పోస్ట్ చేసారు. గొడ్డు కొవ్వు కలిసిన ప్రసాదం హిందూ భక్తులు తినేలా చేయడం అసహ్యాన్ని కలిగించేది. అందుకే దేవాలయాలు ప్రభుత్వ పాలనలో కాకుండా భక్తుల ఆధీనం నడవాలి. భక్తి లేని చోట పవిత్రత ఉండదు. హిందూ దేవాలయాలు ప్రభుత్వ పరిపాలన ద్వారా కాకుండా భక్తులైన హిందువులచే నిర్వహించబడమే మంచిది. అని ఆయన రాసుకొచ్చారు. ప్రఖ్యాత తిరుపతి దేవస్థానంలోని ప్రసాదంలో బీఫ్ టాలో మిళితమైందని వచ్చిన వార్తలకు ప్రతిస్పందనగా ఆయన ఈ ట్వీట్ చేశారు. ఈ అంశంపై దేశవ్యాప్తంగా ఆగ్రహావేశాలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజల నిరసనల మధ్య, హిందూ దేవాలయాల పవిత్రత, సమగ్రతను కాపాడే లక్ష్యంతో ఆలయ నిర్వహణను తిరిగి భక్తులకే ఇవ్వాలన్న డిమాండ్స్ పెరుగుతున్నాయి.

# కావూరి హిల్స్‌లో ఆక్రమణ కూల్చివేత

## కోర్టు ఆదేశాలు ఉన్నాయన్న కమిషనర్ రంగనాథ్



**హైదరాబాద్, సెప్టెంబర్ 23 :** హైదరాబాద్‌లో హైడ్రా ఆక్రమణల కూల్చివేతలు కొనసాగు తున్నాయి. మాదాపూర్‌లో అక్రమ నిర్మాణాలను హైడ్రా కూల్చివేస్తోంది. కావూరి హిల్స్ లోని పార్కు ప్రాంతంలో ఆక్రమణలను అధికారులు తొలగించారు. పార్కులో ఏర్పాటు చేసిన స్పోర్ట్స్ అకాడమీపై గత కొంతకాలంగా కావూరి హిల్స్ అసోసియేషన్ ఫిర్యాదు చేస్తోంది. ఈ క్రమంలో సోమవారం ఉదయం అకాడమీ నిర్మాణాలను తొలగించారు. అనంతరం అక్కడ కావూరి హిల్స్ పార్కు అని బోర్డు ఏర్పాటు చేశారు. మరోవైపు దీనిపై స్పోర్ట్స్ అకాడమీ నిర్వాహకులు స్పందించారు. కావూరి హిల్స్ అసోసియేషన్ తమకు 25 ఏళ్లకు లీజుకు ఇచ్చిందన్నారు. ఆ గడువు ముగియక ముందే నిర్మాణాలను అన్యాయంగా తొలగిస్తున్నారని ఆరోపించారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ కోర్టు ఆదేశాలతో అక్రమ నిర్మాణాలను కూల్చివేసినట్లు స్పష్టం చేశారు.

## ఆశ్రమ పాఠశాలలో వైద్య శిబిరం

**ప్రజానావ, నేరడిగొండ:** మండలంలోని లఖంపూర్ ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో సోమవారం వైద్య శిబిరం నిర్వహించారు. 190 మంది బాలికలకు రక్తహీనత, సీబీపీ పరీక్షలు చేశారు. రక్త హీనతతో బాధ పడుతున్న బాలికలకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ఈ నెల 23 నుంచి 26 వరకు ఐటీడీఏ పరిధిలోని అన్ని గిరిజన ఆశ్రమ పాఠశాలలోల పోషణ మిత్ర కార్యక్రమం నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈవో పవార్ రవీందర్, ఎంఎల్ హెచ్‌పీ వైష్ణవి, ఏఎన్ఎం అమ్మిబాయి, సంగీత, లలిత, హెచ్ఏ శ్రీనివాస్ రెడ్డి, వైద్య సిబ్బంది పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



## విద్యాభివృద్ధికి కృషి చేయాలి



**ప్రజానావ, నేరడిగొండ:** ఉపాధ్యాయ వృతి చాలా పవిత్రమైనదని, ప్రతి ఉపాధ్యాయుడు విద్యా అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పిలుపునిచ్చారు. సోమవారం మండలకేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో పీఆర్టీయూటీఎస్‌జిల్లా కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం పీఆర్టీయూటీఎస్ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో బోథ్, బజార్‌హత్నూర్, నేరడిగొండ, గుడిహత్నూర్ మండలాల్లో నూతనంగా ఎన్నుకోబడ్డ కార్యవర్గ సభ్యులను, ఎమ్మెల్యే వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ, ఉపాధ్యాయులు విద్యార్థుల జీవితాలను చక్కగా తీర్చిదిద్దాలని, వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బోథ్ మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, నేరడిగొండ మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, పీఆర్టీయూటీఎస్ కార్యవర్గ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## గడువులోగా సభ్యత్వాలను పూర్తిచేయాలి



**ఉద్యమ కెరటం, నేరడిగొండ:** మండలంలో కొనసాగుతున్న బీజేపీ సభ్యత్వాలను నిర్ణీత వ్యవధిలో పూర్తిచేయాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు గుమ్మడి భీంరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కుంటాల, వెంకటాపూర్, పట్పటి తండా, వాగ్ధారి గ్రామాల్లో సభ్యత్వ నమోదు ప్రక్రియను పరిశీలించి కొన్ని సూచనలు చేశారు. పార్టీ మండలానికి నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని సభ్యత్వ నమోదులో నేరడిగొండ మండలం అగ్రగామిగా నిలువాలని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు సాబ్లే సంతోష్ సింగ్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు గట్టు నారాయణ, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు చెట్‌పల్లి వెంకటేష్, పోలింగ్ బూత్ అధ్యక్షుడు అర్జున్, మోతిరాం, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన అనామకుడికి బీజేపీకి సంబంధం లేదు

### మండలాధ్యక్షుడు సాబ్లే సంతోష్



**ప్రజానావ, నేరడిగొండ:** బీజేపీ పార్టీలో లేని వ్యక్తిని బీజేపీని వదిలి బీబిఆర్ఎస్ లో చేరిక అని కొన్ని వార్త పత్రికల్లో రావడం విడ్డూరమని బీజేపీ మండల అధ్యక్షుడు సాబ్లే సంతోష్ సింగ్ అన్నారు. సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. బీఆర్ఎస్ పార్టీలో ఉన్న వాళ్లకు మళ్లీ మళ్లీ కండువా కప్పుతూ బీజేపీ వాళ్లు వారి పార్టీలో చేరారని తప్పుడు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. అధికారం లేకపోవడంతో బీఆర్ఎస్‌వాళ్లు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని, పార్లమెంట్ ఎన్నికల్లో నేరడిగొండ మండలంలో బీఆర్ఎస్‌ప్రజలు మూడో స్థానాన్ని కట్టబెట్టారని, ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన బీఆర్ఎస్ కు తమ పార్టీ కూడా ఉందనే విషయాన్ని ప్రజలు ఎక్కడ మర్చిపోయారో అనే భయం చుట్టుకుందని, కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయంగా బీజేపీ ఎదగడాన్ని సహించలేక ఇలా బట్ట కాల్చి మీద పడేస్తున్నారని విమర్శించారు. ఎవరైతే బీజేపీ నుంచి చేరిన వ్యక్తి అని ప్రచారం చేస్తున్నారో.. ఆయనకు ఇప్పటివరకు బీజేపీ సభ్యత్వం కూడా లేదని.. ఎవడో అనామకుడిని తీసుకొచ్చి బీజేపీ సభ్యుడు అనడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నానమన్నారు. పార్టీలో చేరే వ్యక్తి ఎవరో ముందు వెనుక ఆలోచించకుండా వారి అనుచరులు ఎమ్మెల్యే దగ్గర మార్కులు కొట్టేయాలని, ఎవరిని పడితే వారిని తెచ్చి చేర్పించాలనే తాపత్రయపడుతున్నారని అన్నారు. ఎమ్మెల్యే అనుచరులలో ఆధిపత్య పోరు నడుస్తుందని అన్నారు. బీజేపీ కార్యకర్తలెవరు కూడా తాము నమ్మిన సిద్ధాంతాన్ని, ధర్మాన్ని వదిలి వేరే పార్టీలోకి వెళ్లే సాహసం చేయరన్నారు. గతంలో ఊరికో బీజేపీ కార్యకర్తలు ఉండేవారని, కానీ ఇప్పుడు పరిస్థితి మారిందని, ప్రతీ ఊరిలో పదుల సంఖ్యలో బీజేపీ సైన్యం ఉన్నదని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ మెజార్టీ స్థానాలు కైవసం చేసుకుంటుందని తెలిసి, ఇలాంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని విమర్శించారు. ఎవరైనా చేరితే అధికార కాంగ్రెస్ పార్టీలో పనులు జరుగుతాయని చేరుతారే తప్ప.. అసలు అధికారంలో లేని బీఆర్ఎస్‌లో ఎందుకు చేరుతారని ప్రశ్నించారు. బీఆర్ఎస్ వాళ్లు తమకు తాము అతిగా ఊహించుకుంటున్నారని విమర్శించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీ అని బీఆర్ఎస్ అసలు పోటీయే కాదని స్పష్టం చేశారు. అందుకు ఉదాహరణ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును గుర్తుచేసుకోవాలని హితవు పలికారు.

# నిలిచిన పాల బిల్లులు

- పాడి రైతులకు ప్రోత్సాహం కరువు
- రోడ్డెక్కిన విజయ డెయిరీ పాడి రైతులు
- పాడి రైతులను మరిచిన పాలకులు
- నాలుగు నెలలుగా నిలిచిన పాల బిల్లులు
- నాలుగేళ్లుగా రాని ప్రోత్సాహం
- రెగ్యులర్ బిల్లులు సైతం అందని పరిస్థితి
- ఆదిలాబాద్ జిల్లాలో బకాయి పడిన దాదాపు రూ.కోటి



**తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ అనుబంధ రంగాలపై సవతి తల్లి ప్రేమను ప్రదర్శిస్తోంది. నూటికి 80 శాతానికి పైగా ఆధారపడిన వ్యవసాయం దాని అనుబంధ రంగాలను ప్రోత్సహించడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారనే విమర్శలు వస్తున్నాయి. అష్టకష్టాలు పడిపశువులను పెంచి వాటి ద్వారా వచ్చే పాలు అమ్ముకుంటే కనీసం బిల్లులైన రాకుంటే ఎలా బతకాలని పాడి కుటుంబాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పాడి పరిశ్రమ మను గుర్తించి నెల నెల బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని రైతు సంఘాలు కోరుతున్నారు.**

**ప్రజానావ, నేరడిగొండ:** వ్యవసాయంతో పాటు అనుబంధరంగమైన పాడిని నమ్ముకున్న రైతులు పాలకుల నిర్లక్ష్యంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డెయిరీకి పాలు పోసే రైతులకు సకాలంలో బిల్లు రాక పోవడంతో పాడి కుటుంబాలు ఆందోళన చెందుతున్నారు. అతివృష్టి, అనావృష్టితో వ్యవసాయంలో పెట్టుబడి కూడా వెళ్లడంలేదు. దీంతో ప్రత్యామ్నాయంగా పాడి పరిశ్రమను ఎంచుకున్నారు. పాడి పశువులను నమ్ముకున్న రైతులకు పాల బిల్లులు సకాలంలో చెల్లించకపోవడంతో అప్పులు చేయవలసిన పరిస్థితి వస్తుందని రైతులు అన్నారు. వ్యవసాయం అనుబంధ రంగాలను ప్రోత్సహిస్తామని పాలకులు చెబుతున్న అమలు చేయడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా నాలుగు పాల సేకరణ కేంద్రాలు ఉన్నాయి. వీటి ద్వారా నిత్యం 1200 వందల లీటర్ల పాలు సేకరణ జరుగుతుంది. ఒక ఇచ్చోడ మండల పాల సేకరణ పరిధిలో గల బోథ్,సోనాల, ఇచ్చోడ గ్రామాల ద్వారా నిత్యం 4వందల లీటర్ల పాల సేకరణ జరుగుతుంది. ఒక ఇచ్చోడ కేంద్రానికి 35 లక్షల బకాయి ఉందని యజమాని చెప్పారు. గత ప్రభుత్వం ప్రకటించిన లీటర్ కు నాలుగు రూపాయల ప్రోత్సాహం రెగ్యులర్ బిల్లులు జిల్లా వ్యాప్తంగా ఉన్న నాలుగు పాల సేకరణ కేంద్రాలకు సుమారు కోటి వరకు బకాయిలున్నాయి. నాలుగేళ్లుగా జాడలేని ప్రోత్సాహంలేక చాలా మంది రైతులు పాడి పరిశ్రమకు దూరమవుతున్నారు. బోథ్ మండలంలోని సోనాల గ్రామానికి చెందిన పాడి రైతు సమయానికి బిల్లులు రాక ఉన్న ఇరువై గేదెలకు పోషణ భారమై ఇటీవల 10 గేదెలను అమ్మేసాడని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం 2016లో పాడి రైతులను ప్రోత్సహించేందుకు లీటరుకు ప్రోత్సాహకంగా లీటరుకు నాలుగు రూపాయలు ఇచ్చే కార్యక్రమాన్ని ప్రారంభించింది. మొదట్లో రెండు నెలల పాటు సాఫీగానే ప్రోత్సాహం రైతులకు ఇచ్చారు. ఆ తర్వాత రెండు మూడు ఏళ్లకు ఒక్కసారి రావడం పరిపాటిగా మారింది. 2020 ఏప్రిల్ నుంచి రైతులకు ప్రోత్సాహం పూర్తిగా నిలిపేశారు. నాలుగేళ్లుగా ప్రోత్సాహకం రాకపోవడంతో సుమారు కోటి మేర బిల్లులు పెండింగ్ ఉన్నాయని రైతులు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో నైనా తమ కష్టాలు తీరుతాయనుకుంటే రెగ్యులర్ బిల్లుల కూడా పెండింగులో పెట్టారని రైతులు పేర్కొన్నారు. అదేవిధంగా మే మొదటి తేదీ నుంచి మూడు బిల్లులు పెండింగ్ ఉండడంతో సుమారు రూ. లక్షల్లో రైతులకు రావాల్సిందని అంచానా. దీంతో తమకు పాడి పశువుల పోషణ భారంగా మారుతుందని రైతులు చెప్పారు.

### రోడ్డు పైకి వచ్చి నిరసన తెలిపిన పాడి రైతులు

గత మూడు నెలల నుంచి పాల బిల్లులు రావడం లేదని దింతో పాడి పోషణకు ఇబ్బందులు పడాల్సివస్తుందని, సోమవారం ఇచ్చోడ మండలం కేంద్రంలో విజయ డైరీ పాడి రైతులు రోడ్డు పైకి వచ్చి ఆందోళనకు దిగారు. పాడి మీదనే తమ జీవనం సాగుతుందని, సమయానికి బిల్లులు చెల్లించకాపోతే పశువుల పోషణ భారం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే బిల్లులు చెల్లించాలి డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన తీవ్రం చేస్తామని హెచ్చరించారు.



### బిల్లులు వెంటనే చెల్లించాలి

ఇచ్చోడ పాల సేకరణ కేంద్రం ద్వారా నిత్యం నాలుగు వందల పాలు సేకరణ చేపట్టడం జరుగుతుంది. గత మూడు నెలల నుంచి కమిషన్ లేదు, మూడు సంవత్సరాల నుంచి ప్రోత్సహకం అందడంలేదు.దాంతో తీవ్ర ఇబ్బందిగా మారింది. ప్రభుత్వం దృష్టి పెట్టి వెంటనే బిల్లులు, ప్రోత్సాహకం అందించాలి.

**- షిండే యోగేశ్వర్, పాల కేంద్రం అధ్యక్షులు**

### పశు పోషణ భారంగా మారింది



విజయ డెయిరీకి పోసిన పాల పైసలు మూడు నెలల నుంచి రావడం లేదు. దాంతో పాడి పోషణ భారంగ మారింది. నాకున్న 20 గేదెల్లో పోషణ భారంగా మారి, ఇటీవల 10 గేదెలను అమ్మేశాను. మిగతా వాటినికి కూడా అమ్మడానికి సిద్ధంగా ఉన్నాను. పాడి రైతుకు రావాల్సిన బిల్లులు వెంటనే చెల్లించాలి లేని పక్షంలో పాడి రైతులందరం ఆందోళనకు దిగుతాం.

**- గజానంద్ (సోనాల)కోటా గ్రామం**

## విజయ డెయిరీ రైతుల ధర్నా

**ఉద్యమ కెరటం, ఇచ్చోడ:** ఇచ్చోడ బస్టాండ్ వద్ద విజయ డెయిరీ పాడి రైతులు సోమవారం ధర్నా చేశారు. పాడి మీద జీవనం కొనసాగిస్తున్న తమకు బిల్లులు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తున్నదని రైతులు పేర్కొన్నారు. ప్రభుత్వం మూడు నెలలుగా బిల్లులు చెల్లించడం లేదన్నారు. దీంతో తమకు పాడి పోషణకు కష్టమవుతున్నదని వాపోయారు. గేదెలకు దాణా కూడా తేలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పెండింగ్ లో ఉన్న బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు.



## పాడుబడ్డ బావి పూడ్చివేత

**ప్రజానావ, నేరడిగొండ:** మండల కేంద్రంలో ఉన్న పాడుబడ్డ బావిని సోమవారం అధికారులు పూడ్చివేయించారు. ఇటీవల నేరడిగొండ మండల పర్యటనకు కలెక్టర్ రాగా, బావి విషయాన్ని స్థానికులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. కలెక్టర్ బావిని సందర్శించి, వెంటనే పూడ్చివేసేలా చర్యలు తీసుకోవాలని మండల తహసీల్దార్, ఎంపీడీవో, ఎంపీవో, పంచాయతీ కార్యదర్శికి ఆదేశాలు జారీ చేశారు. దీంతో అప్రమత్తమైన ఎంపీడీవో రాజ్‌వీర్, ఎంపీవో లక్ష్మణ్, ఏపీవో వసంత్ రావ్, పంచాయతీ కార్యదర్శి నర్సారెడ్డి ట్రాక్టర్ల ద్వారా మొరం తెప్పించి, బావి పూడ్చే పనిలో నిమగ్నమయ్యారు.



## మత్తులో మెట్ల నుంచి పడి వ్యక్తి మృతి

**ప్రజానావ, నేరడిగొండ:** మద్యం మత్తులో ఇంటి మెట్లు ఎక్కుతున్న క్రమంలో ప్రమాదవశాత్తూ జారి కింద పడి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలకేంద్రంలో సోమవారం జరిగింది. ఎస్సై ఎల్ శ్రీకాంత్ వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన భోగి అశోక్(38) వ్యవసాయ కూలీగా పని చేస్తూ రోజు మద్యం తాగి, ఇంటికి వచ్చేవాడు. ఆదివారం కూడా మద్యం తాగి, రాత్రి ఇంటికి వచ్చి, ఇంటి మెట్లు ఎక్కుతున్న క్రమంలో జారి కింద పడ్డాడు. తలకు, ముఖంపై తీవ్ర గాయాలు అయ్యాయి. గమనించిన కుటుంబీకులు వెంటనే స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షించి, అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారని ఎస్సై తెలిపారు. మృతుని తల్లి నర్సమ్మ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

## విద్యార్థులకు బహుమతులు



**ప్రజానావ, సిరిసిల్ల:** హిందీ దివస్ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు సిరిసిల్ల బాలికల జూనియర్ కళాశాలలో బహుమతులు అందజేశారు. హిందీ భాష దినోత్సవం తర్వాత సెలవులు, యూనిట్‌టెస్టులు రావడంతో ఆ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. వ్యాసరచన, క్విజ్, ఉపాన్యాస పోటీలలో గెలుపొందిన విద్యార్థినులకు పలు బహుమతులు అందజేశారు. ద్వితీయ భాష హిందీ ఉన్న విద్యార్థులందరికీ ఉచిత హిందీ మెటీరియల్ పంపిణీ చేశారు. హిందీ భాషపై ప్రేమతో ఉత్తమ మార్కుల విద్యార్థినులకు నగదు బహుమతినిచ్చి ప్రోత్సహించిన కళాశాల ప్రిన్సిపాల్ జీ వనజాకుమారిని కళాశాల హిందీ అధ్యాపకులు సయ్యద్ జబీ, స్టాఫ్ ఘనంగా సన్మానించారు.

## ఎస్పీ ఆఫీస్‌కు ఇచ్చోడ ఎస్సై అటాచ్



**ప్రజానావ, ఇచ్చోడ:** ఇచ్చోడ ఎస్సై నరేష్‌ను ఎస్పీ ఆఫీసుకు అటాచ్ చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యం.. మహిళా కానిస్టేబుల్ భోజనం విషయంలో వివాదం.. ఇచ్చోడ కేంద్రంలో జరిగిన పలు దొంగతనాల పెండింగ్ కేసుల పట్ల నిర్లక్ష్యం వహించడం వంటి పలు అంశాలను పరిగణలోకి తీసుకొని, ఎస్పీ ఆఫీస్‌కు అటాచ్ చేస్తున్నట్లు ఉన్నతాధికారులు తెలిపారు. బోథ్ నియోజకవర్గ ప్రధాన వాణిజ్య కేంద్రమైన ఇచ్చోడలో గతంలో కూడా పలువురు ఎస్సైలు సైతం క్రమశిక్షణ చర్యల కింద అటాచ్‌అయ్యి వెళ్లడం విశేషం.

## గుర్తింపు కార్డు, ధ్రువపత్రం కోసం ట్రాన్స్ జెండర్లు దరఖాస్తు చేసుకోవాలి

**జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆడెపు భాస్కర్**



**ప్రజానావ, ఆసిఫాబాద్ టౌన్ :** జిల్లాలోని అర్హులైన ట్రాన్స్‌జెం డాలు గుర్తింపు కార్డు, ధ్రువపత్రం కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆడెపు భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన ట్రాన్స్‌జెండర్లకు జీవనోపాధి కింద వ్యవసా యం, అనుబంధ పరిశ్రమలు, సేవా వ్యాపారాలను స్థాపించుకొని స్థిరమైన ఆదాయాన్ని పొంది సాధారణ జీవనాన్ని గడపాలనే ఉద్దేశంతో ప్రభుత్వం దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్ల సంక్షేమ శాఖ ద్వారా పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నదని చెప్పారు. ఇప్పటివరకు జిల్లాలో దరఖాస్తు చేసుకున్న 24 మంది ట్రాన్స్ జెండర్లకు గుర్తింపు కార్డు, ట్రాన్స్ జెండర్ ధ్రువపత్రాలు అందించినట్టు తెలిపారు. వివరాలకు జిల్లా సంక్షేమ శాఖ ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ రవికుమార్‌ను సంప్రదించాలని తెలిపారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

**ఆసిఫాబాద్‌కలెక్టర్ వెంకటేష్ దోత్రే**



**ప్రజానావ, ఆసిఫాబాద్ :** ప్రజావాణి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారుల స మన్వయంతో పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుం టామని ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకే శ్వర్ రావుతో కలిసి అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీ కరించారు. సిర్పూర్(టీ) మండలం లోనవెల్లి గ్రామానికి చెందిన గుబ్డే సింధుబాయి తనకు వితంతు పింఛన్ ఇప్పించాలని అర్జీ ఇచ్చింది. తనకు రావాలిసన జీపీఎఫ్, ఈఎల్ సంబంధిత బిల్లులు ఇప్పించాలని దహేగాం మం డల కేంద్రానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు ఆనంద్ కుమార్ అర్జీ సమర్పించారు. ఆసిఫాబాద్ మున్సిపల్ కా ర్యాలయం నుంచి తాను కోరిన సమాచారం ఇప్పించాలని ఆసిఫాబాద్ పట్టణంలోని హడ్కో కాలనీకి చెందిన వైద్య సంతోష్ కుమార్ దరఖాస్తు అందజేశారు. తనకు రైతు రుణమాఫీ వర్తింపచేయాలని కోరుతూ వాంకిడి మండల కేంద్రానికి చెందిన దుర్గం శ్యాం రావు అర్జీ సమర్పించారు. తమ గ్రామాన్ని ఖైరిగాం గ్రామపంచాయతీ నుంచి వేరుచేసి, నూతన గ్రామపంచాయతీ ఏర్పాటు చేయాలని రెబ్బెన మండలం ఎడవెల్లి గ్రామస్తులు దరఖాస్తు ఇచ్చారు. తమ గ్రామంలో తరచుగా విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని, సమస్య పరిష్కరించాలని కెరమెరి మండలం పరందోలి, ముఖద్దంగూడ గ్రామస్తులు కోరారు. తన తండ్రికి రైతు రుణమాఫీ డబ్బులు వచ్చినందున బ్యాంకు నుండి ఇప్పించాలని కెరమెరి మండలం గోయగాం గ్రామానికి చెందిన తాక్కండే దత్తు దరఖాస్తు అందజేశారు. ఆసిఫాబాద్ మున్సిపాలిటీలో ఇండ్ల రిజిస్ట్రేషన్ జరిగేలా చర్యలు తీసు కోవాలని ఆసిఫాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన ఎండీ అహ్మద్ అర్జీ సమర్పించారు. తాను గ్రామపంచాయతీ సర్పంచ్‌గా 14 నెలల పాటు పనిచేసినందున సంబంధిత జీతం ఇప్పించాలని కౌటాల మండలం గుడ్ల బోరి గ్రామానికి చెందిన పాలే రామ్ దాస్ అర్జీ ఇచ్చారు. తనకు ఆశ వర్కర్‌గా అవకాశం కల్పించి, ఉపాధి ఇప్పించాలని కెరమెరి మండలం ముఖద్ధంగూడ గ్రామానికి చెందిన పతంగి జ్యోత్స్న కోరింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరమే పరిష్కరించేలా అధికారుల సమన్వయంతో కృషి చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, అర్జీదారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వం

**ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు టి.దివాకర్**

**ప్రజానావ, ఆసిఫాబాద్ :** కార్మిక వ్యతిరేక విధానాలు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తూ కార్మిక లోకానికి తీవ్ర అన్యాయం చేస్తుందని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు దివాకర్ ఆరోపించారు. కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు సోమవారం బ్లాక్ డే లో భాగంగా జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు టీ దివాకర్ మాట్లాడుతూ గత దశాబ్ది కాలం నుంచి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక కర్షక వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని అన్నారు. కార్మికులు ఎన్నో పోరాటాలు త్యాగాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాల నుంచి 29 కార్మిక చట్టాలను సవరణల పేరుతో కార్పొరేట్లకు అనుకూలంగా, నాలుగు లేబర్ కూర్లను తయారు చేశారని అన్నారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోళ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు . కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని,బొగ్గు బ్లాక్ లను వేలం వేయడాన్ని ఆపివేసి, సింగరేణికి కేటాయించాలని, అసంఘటిత పనిచేస్తున్న కార్మిక వర్గానికి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు సుధాకర్, చిరంజీవి, నాయకులు శ్రీనివాస్, మధుసూదన్, బాలు, షెఫీ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## సత్వరమే పరిష్కరించాలి

**ఆదిలాబాద్‌కలెక్టర్ రాజర్షి షా**



**ప్రజానావ, ఆదిలాబాద్:** ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదిలాబాద్ కలెక్టర్‌రాజర్షి షా ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ మండలాల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించారు. వాటిని సంబంధిత అధికారులకు పరిష్కారం కోసం ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడాతూ.. ఆయా శాఖల మండలాధికారులు అర్జీలను సత్వర పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ప్రజావాణిలో మొత్తం 160 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఈవో జితేందర్ రెడ్డి, డీఆర్డీవో పీడీ సాయన్న, జిల్లా అధికారులు తదితరులు ఉన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరిస్తాం

**కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా**

**ప్రజానావ, కాగజ్ నగర్ :** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత అధికారుల సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల అన్నారు. సోమవారం కాగజ్ నగర్ లోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారులకు సమన్వయంతో చర్యలు తీసుకుంటారని చెప్పారు. ప్రజావాణి కార్యక్రమంలో 66 దరఖాస్తులు అందాయని, వీటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.





## కామగిరిలో డ్రైడే- ఫ్రైడే కార్యక్రమం

**ప్రజానావ, ఇచ్చోడ:** ఇచ్చోడ మండల్ కామగిరి గ్రామంలో డ్రైడే - ఫ్రైడే కార్యక్రమం నిర్వహించారు. కార్యదర్శి అజర్‌అహ్మద్ ఇంటింటికి వెళ్లి, నీటి నిల్వ గుంతలు, పరిసరాలను పరిశీలించారు. పాడైన వస్తువులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ ఆబేదా బేగం, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మహిళల్లో చైతన్యం కోసమే ఇందిరా ఫెలోషిప్

**కాంగ్రెస్ ఆదిలాబాద్‌పార్లమెంట్ ఇన్‌చార్జి ఆత్రం సుగుణక్క**




**ప్రజానావ, ఆదిలాబాద్:** మహిళల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు ఇందిరా ఫెలోషిప్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు కాంగ్రెస్ ఆదిలాబాద్‌పార్లమెంట్ ఇన్‌చార్జి, ఇందిరా ఫెలోషిప్ ఉమ్మడి జిల్లా యూనిట్ ఇన్‌చార్జి ఆత్రం సుగుణక్క తెలిపారు. ఇందిరా ఫెలో షిప్ ద్వారా రాజకీయాల్లో మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం ముఖ్యఉద్దేశంగా సోమవారం మావల మండల కేంద్రంలో ఫెలోషిప్ మెంబర్స్ కు బూత్ క్యాంప్ వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ శక్తి అభియాన్‌లో భాగంగా 'ఉమెన్ ఎంపవరింగ్,హౌట్రాన్స్‌ఫార్మింగ్ పాలిటిక్స్' అనేహొలక్ష్యంతో ఇందిరా ఫెలోషిప్ అనే ఒక సంస్థను రాహుల్ గాంధీ ఆలోచన మేరకుపఏర్పాటు చేశారన్నారు. గ్రామీణ, పట్టణ, నగరాల్లోని అన్ని వర్గాలపమహిళలను ఎంపిక చేసుకుని, వారికిపఇందిరా ఫెలోషిప్ పేరు మీద ఆర్థిక సహకారం అందించడం, రాజకీయాల్లో వారిహొ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం ఈ సంస్థ ముఖ్య ఉద్దేశంగా సంస్థ పనిచేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫెల్లోషిప్ తెలంగాణ కోఆర్డినేట్ శివలాల్ నేతికల్, తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గిమ్మ సంతోష్, పట్టణ అధ్యక్షుడు గుడిపల్లి నగేష్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చరణ్ గౌడ్, సీనియర్ నాయకురాలు నవీన్ రెడ్డి దామోదర్ రెడ్డి సునీల్ జాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# యువజన క్రీడా పోటీలకు దరఖాస్తుల స్వీకరణ

**జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి రమాదేవి**

**ప్రజానావ, ఆసిఫాబాద్ టౌన్ :** జిల్లా స్థాయి యువజనోత్సవాల్లో భాగంగా ఈ నెల 28న ప్రారంభం కానున్న ఉత్సవాల సందర్భంగా జిల్లా స్థాయి సాంస్కృతిక ఉత్సవాల కింద అనేక అంశాల్లో నిర్వహించనున్న పోటీల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి రమాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాకు సంబంధించిన కళాకారులైన యువతి యువకులకు జానపద నృత్యం-సమూహం, జానపద నృత్యం-వ్యక్తిగతం, జానపద పాట-సమూహం, జానపద పాట-వ్యక్తిగతం, లైఫ్ స్కిల్స్, కాంపోనెంట్ - కథా రచన, పోస్టర్ మేకింగ్, సైన్స్ ఫెయిర్ మేళ, ప్రకటన, ఫోటోగ్రఫీ పోటీలలో, టెక్స్ టైల్స్, వ్యవసాయ ఉత్పత్తులలో ప్రతి అంశంలో పోటీలు నిర్వహించి విజేతలను నిర్ణయించి ప్రథమ స్థానం పొందిన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేస్తారని తెలిపారు. పోటీలలో పాల్గొని యువ కళాకారులు జిల్లాకు చెందిన వారై ఉండాలని, పోటీల్లో పాల్గొనే వారి వయసు పోటీ నిర్వహించే నాటికి 15-29 సంవత్సరాల మధ్య ఉండాలని, పోటీలో పాల్గొని అంశానికి సంబంధించిన సామగ్రిని అభ్యర్థులు తమ వెంట తెచ్చుకోవాలని తెలిపారు. జానపద నృత్యం-సమూహంలో 10 మంది సభ్యుల బృందం 15 నిమిషాల గరిష్ట కాలపరిమితి మించకుండా ప్రదర్శన చేయవలసి ఉంటుందని, జానపద పాట-సమూహంలో 10 మంది కంటే ఎక్కువ సభ్యులు ఉండరాదని, పోటీలు జిల్లా కేంద్రంలోని ఆదివాసీ భవన్/ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వివరాలకు 9440010453ను, జిల్లా యువజన క్రీడా శాఖ కార్యాలయంలో పని వేళలో సంప్రదించవచ్చని తెలిపారు.





# పీఎం విశ్వకర్మ పథకం అమలుకు సమన్వయంతో పని చేయాలి

**ఉద్యమ కెరటం, ఆసిఫాబాద్ :** ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం అమలుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆసిఫాబాద్‌కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో విశ్వకర్మ పథకం లబ్ధిదారుల కు శిక్షణ అనంతరం బ్యాంకు రుణాలపై అధికారులు, అమలు కమిటీ సభ్యులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకం జిల్లాలో పకడ్బందీగా అమలు చేసేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కులవృత్తులు చేసుకునే వారి అభివృద్ధి కోసం ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం ప్రారంభించిందని, టైలరింగ్, బార్బర్, భవన నిర్మాణ మేస్త్రీలుగా శిక్షణ పూర్తయిన వారికి కిట్లు అందించడంతో పాటు బ్యాంకు రుణ సదుపాయం కల్పించేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు. శిక్షణ సమయంలో స్టయిపెండ్‌అందించే లా చూడాలని తెలిపారు. జిల్లాలో 2 వేల 196 దరఖాస్తులు రాగా, మొదటి దశలో గ్రామపం చాయతీల పరిధిలో 992 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, రెండోదశలో 864 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని, మూడో దశలో 447 దర ఖాస్తుల మంజూరుకు సిఫారసు చేశారన్నారు. శిక్షణ కోసం ఎంపికైన అభ్యర్థులకు ఆసిఫాబాద్, కాగజ్ నగర్ లలో శిక్షణ ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని, కార్పెంటర్, ధోబీ, బార్బర్, మేషన్ అభ్యర్థులకు శిక్షణ ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని అధికారు లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ అశోక్, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి సజీవన్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి లక్ష్మీనారాయణ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారాం, జిల్లా అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రామకృష్ణ, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, అధికారి ప్రశాంత్, అమలు కమిటీ సభ్యులు శ్రీశైలం, మురళి తదితరులు పాల్గొన్నారు.



## లోక్‌అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యేలా చూడండి

**ఉద్యమ కెరటం, సిర్పూర్(టీ):** సిర్పూర్(టీ) సివిల్ కోర్టులో ఈ నెల 28న జాతీయ లోక్ అదాల్ నిర్వహిస్తున్నట్టు న్యాయమూర్తి అజయ్ తెలిపారు. సోమవారం పోలీసు ఉన్నతాధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దీనిని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లోక్ అదాల్‌లో ఎక్కువగా కేసులు పరిష్కారం అయ్యేలా చూడాలని పోలీస్ శాఖకు తెలిపారు. ఈ సమావేశంల డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు సౌకర్యం లేక గర్భిణి అవస్థలు!

**ప్రాణాలు పోతేనే పట్టించుకుంటారా.. ■ మండిపడ్డ గ్రామస్తులు**

**ప్రజానావ, బెజ్జూర్ (పెంచికల్ పేట్) :** రోడ్డు సౌకర్యం లేక ఆదివాసీ గర్భిణి అవస్థలు పడ్డ సంఘటన పెంచికల్‌పేట్ మండలంలో జరిగింది. పెంచికలపేట్ మండలం కమార్గాం గ్రామానికి చెందిన సిడం శ్యామల అనే గిరిజ న మహిళ పురిటి నొప్పులతో బాధపడుతున్న సందర్భంలో 108 అంబులెన్స్ ను సంప్రదించగా, రోడ్డు సౌకర్యం బాగా లేకపోవడంతో మాణిక దేవర అడవి ప్రాంతంలోనే అంబులెన్స్ ఆగిపోయింది. దీంతో ఆమె నరకయాతన అనుభవించింది. అంబులెన్స్ పైలట్ నానా ఇబ్బందులు పడుతూ కష్టపడి అంబులెన్స్ ను ఆసుపత్రికి తీసుకువచ్చాడు. పురిటి నొప్పులతో బాధపడుతూ మహిళను చూసి కుటుంబీకులు, గ్రామస్తులు మండిపడ్డారు. రోడ్డు కోసం అధికారులకు, పాలకులకు ఎన్నిసార్లు వేడుకున్న పట్టించుకోవడంలేదని, దీంతో తమ నరకయాతన అనుభవిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కమ్మర్గాం నుండి మురళిగూడెం వరకు నాలుగు కిలోమీటర్లు నిండు గర్భిణులు, బాలింతలు నడిచిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. ఆదివాసులు నివాసం ఉంటున్న ప్రాంతాల్లో అటవీ అనుమతుల అంటూ రోడ్లను నిర్మించకపోవడం బాధాకరమని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు , పాలకులు స్పందించి రోడ్లను నిర్మించాలని, లేదా ప్రస్తుతం ఉన్న రోడ్లను మరమ్మత్తులు చేయించి వాహనాలు నడిచే విధంగా చర్యలు చేపట్టాలని గిరిజనులు కోరుకుంటున్నారు.

## బాధిత పోలీసు కుటుంబ సభ్యులకు సహకారం అందిస్తాం

**ఆదిలాబాద్ ఎస్పీ గౌష్ ఆలం**




**ప్రజానావ, ఆదిలాబాద్:** బాధిత పోలీసు కుటుంబ సభ్యులకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఆదిలాబాద్ ఎస్పీ గౌష్ ఆలం అన్నారు. ఇటీవల ఆర్ఎస్సైలు జీ మారుతి, కే మార్కండేయ, రిజర్వు ఇన్‌స్పెక్టర్ మృతి చెందగా, ఎస్బీఐ ఇన్సూరెన్స్‌రూ.5 లక్షల చెక్కులను బాధిత కుటుంబీలకు సోమవారం ఎస్పీ అందజేశారు. రాష్ట్రంలోని మొదటిసారిగా పోలీస్ శాలరీ ప్యాకేజీ ఇన్సూరెన్స్ ద్వారా లబ్ధి పొందిన ఇరువురి కుటుంబ సభ్యులను జిల్లా ఎస్పీ తన కార్యాలయంలో చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత పోలీసు కుటుంబ సభ్యులకు జిల్లా పోలీసు యంత్రాంగం ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు. ఎలాంటి సమస్యలకైనా జిల్లా అసోసియేషన్ సభ్యులను జిల్లా పోలీసు ఉన్నతాధికారిని సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ(ఆపరేషన్) బీ సురేందర్రావు, డీఎస్పీ పోతారం శ్రీనివాస్, సీసీ దుర్గం శ్రీనివాస్, అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత, ఎస్బీఐ బ్యాంకు సిబ్బంది, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

**ప్రజానావ, కాగజ్‌నగర్ టౌన్:** పట్టణంలోని ప్రజాలైఫ్ కేర్ ఆసుపత్రిలో ప్రతి మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నారని, దీనిని ప్రజలు స్వదినియోగం చేసుకోవాలని సిర్పూర్ ఎమ్మెల్యే, ప్రజాబంధు ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్‌పాల్వాయి హరీష్ బాబు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి శుక్లాలు ఉన్నవారు, కంటి చూపు మందగించిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. తప్పనిసరిగా ఓటర్ గుర్తింపు కార్డు జిరాక్స్ (2), ఆధార్ కార్డు జిరాక్స్ (2), రేషన్ కార్డు జిరాక్స్ (2),2 ఫోటోలు వెంట తీసుకురాగలరని, పూర్తి వివరాల కోసం వివరాలకు ప్రజా లైఫ్ కేర్ హాస్పిటల్, 8008880802 సంప్రదించవచ్చని తెలిపారు.



## బొగ్గు బ్లాకులను సింగరేణికి కేటాయించాలి

**ఏఐటీయూసీ బెల్లంపల్లి రీజియన్ అధ్యక్షుడు బోగే ఉపేందర్**



**ప్రజానావ, రెబ్బెన :** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సింగరేణి బొగ్గు బ్లాకులను సింగరేణి సంస్థకే కేటాయిం చాలని, అలాగే సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఏఐటీయూసీ బెల్లంపల్లి రీజియన్ అధ్యక్షుడు బోగే ఉపేందర్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా, కార్మి క, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సోమవారం కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు (బ్లాక్ డే) సందర్భంగా నాలుగు లేబర్ కోడ్ పత్రాలను సింగరేణి ఏరియా గోలేటిలోని సీహచ్‌పీలో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజా,రైతు,కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని అన్నారు. కార్మిక వర్గాన్ని కేంద్ర ప్రభుత్వం ( బీజేపీ) కట్టు బానిసలుగా తయారు చేస్తున్నారని అన్నారు. నరేంద్ర మోడీ కార్పొరేట్ల కు తొత్తుగా మారి కార్మిక లోకానికి అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో 4 లేబర్ కోడ్లను తెచ్చి బీజేపీ ప్రభుత్వం కార్మికవర్గ హక్కులను విదేశీ-స్వదేశీ పెట్టుబడిదారులకు కట్టబెట్టిందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో కార్మికులు నారాయణ, అలీ, గురుప్రసాద్, అజయ్, రమేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## కులగణన మార్చ్ ను విజయవంతం చేయండి

**బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రమేష్**



**ప్రజానావ, ఆసిఫాబాద్ :** హైదరాబాద్‌లోని సుందరయ్య పార్క్ నుంచి ఇందిరా పార్క్ వరకు ఈ నెల 25న (బుధవారం) జరిగే కులగణన మార్చ్ ను విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రమేష్ పిలుపునిచ్చారు. సోమవారం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మూడు నెలల్లో రాష్ట్రంలో బీసీ గణన చేపట్టి రిజర్వేషన్లు నిర్ధారించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు తీర్పు ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం హైకోర్టు తీర్పును గౌరవించి సమగ్ర కుల గణన చేపట్టడానికి రోడ్ మ్యాప్ ప్రకటించి కులగణన మొదలు పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పురుషోత్తం బాలేష్, ప్రధాన కార్యదర్శి జక్కన్న, రైతు సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వైరాగడి మారుతి పటేల్, జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డల శంకర్, విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు లోబడే లహుకుమార్, మండల అధ్యక్షుడు బల్గారపు మధుకర్, వైద్య సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## దేవరపై స్పెషల్ కేర్ తీసుకుంటున్న జాన్వీ

లేనిదాని కోసం ఆరాటపడేకంటే ఉన్నదాంతో సర్దుకుపోవడమే బెటర్ అంటున్నారు జాన్వీ కపూర్. కెరీర్ మొదటి నుంచి ఇదే అలవాటు చేసుకున్నారు ఈ బ్యూటీ. బాలీవుడ్ కంటే సౌత్‌పైనే ఎక్కువగా ఫోకస్ చేస్తున్న జాన్వీ.. తాజాగా మరో అడుగు ముందుకేసారు. దక్షిణాదిన దంచి కొట్టడం కోసం రూట్ మ్యాప్ రెడీ చేసుకుంటున్నారు. కలిసొచ్చే కాలానికి నడిచొచ్చే హీరోయిన్ అయిపోయింది జాన్వీ కపూర్. అసలే తెలుగులో హీరోయిన్ల కొరత దారుణంగా ఉన్న సమయంలో.. ఎంట్రీ ఇస్తున్నారీమే. ఇదే ఈమెకు వరమైంది. దేవరతో భారీ ఎంట్రీ ఇస్తున్న ఈ బ్యూటీ.. తర్వాత రామ్ చరణ్‌తోనూ నటించే అవకాశం దక్కించుకున్నారు. దేవర విడుదలయ్యాక మిగిలిన హీరోల నుంచి జాన్వీకి ఆఫర్స్ క్యూ కట్టడం ఖాయం. అలాగే సూర్యతోనూ బాలీవుడ్ డైరెక్టర్ ఓం ప్రకాశ్ ప్లాన్ చేస్తున్న కర్ణలో నటిస్తున్నారు జాన్వీ. బాలీవుడ్ హ్యాండిచ్చినా.. సౌత్ మాత్రం జాన్వీని ఆదుకుంటుంది. కష్టకాలంలో అవకాశాలిచ్చి ప్రోత్సహిస్తున్న సౌత్ ఇండస్ట్రీపై ప్రేమ చూపిస్తున్నారు ఈ భామ. జాన్వీ కపూర్ అంటేనే గ్లామర్ క్వీన్. కానీ దేవరలో మాత్రం పర్ఫార్మెన్స్‌కు స్కోప్ ఉన్న పాత్రలో నటిస్తున్నారు. ఇది హిట్టైతే జాన్వీకి తిరుగుండదు. అందుకే దేవరపై స్పెషల్ కేర్ తీసుకుంటున్నారు జాన్వీ. ఆ తర్వాత చరణ్, సూర్య ఎలాగూ ఉన్నారు కాబట్టి పెద్దగా టెన్షన్ పడాల్సిన పనిలేదు. ఎటొచ్చి.. సౌత్‌లో తన కెరీర్‌కు గట్టి పునాది వేసుకుంటున్నారు జాన్వీ కపూర్.




## ప్రేమ, పెళ్లి రూమర్స్‌పై శ్రీలీల రియాక్షన్

టాలీవుడ్ క్రేజీ హీరోయిన్ శ్రీలీల. పెళ్లి సందడి తో తెలుగు తెరకు పరిచయమైన ఈ బ్యూటీ.. ధమాకా తో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. దీంతో ఈ అమ్మడుకు తెలుగులో వరుస ఆఫర్స్ క్యూ కట్టాయి. గతేడాది ఏకంగా అరడజను చిత్రాలను ప్రకటించింది. కానీ కొన్నాళ్లుగా లకు దూరంగా ఉంటుంది శ్రీలీల. ఈ ఏడాది చివర్లో గుంటూరు కారం చిత్రంలో కనిపించిన శ్రీలీల ప్రస్తుతం.. పవన్ కళ్యాణ్ జోడిగా ఉస్తాద్ భగత్ సింగ్ మూవీలో నటిస్తుంది. ఈ మూవీ షూటింగ్ జరుపుకుంటున్న సంగతి తెలిసిందే. అలాగే నితిన్ సరసన రాబిన్ హుడ్ చిత్రంలో నటిస్తుంది. తాజాగా ఓ చిట్ చాట్ లో పాల్గొన్న శ్రీలీల తన ప్రేమ, పెళ్లి గురించి వస్తున్న రూమర్స్ పై స్పందించింది. కొన్నాళ్లుగా ఆమె తన స్నేహితుడితో ప్రేమలో ఉందనే నెట్టింట హల్చల్ చేస్తున్నాయి. ఈ క్రమంలోనే శ్రీలీల మాట్లాడుతూ.. తన ప్రేమ, పెళ్లి గురించి వస్తున్న అవాస్తవమని.. ప్రస్తుతం తన దృష్టి మొత్తం చదువు, లపైనే ఉందని తెలిపింది. చదువు మధ్యలో ఉన్నప్పుడు ఇండస్ట్రీలో అడుగుపెట్టానని తెలిపింది. అందుకే ముందుగా చదువు పూర్తి చేయాలని అనుకుంటున్నానని.. త్వరలోనే స్టడీ కంప్లీట్ చేసి ఆ తర్వాత లపై ఫోకస్ చేస్తానని తెలిపింది. ప్రస్తుతం తనకు ఖాళీ సమయం లేదని.. చదువు, నటన తప్ప మరో ఆలోచన లేదని చెప్పుకొచ్చింది.

## కన్నప్ప నుంచి మారెమ్మ పోస్టర్ విడుదల

మంచు ఫ్యామిలీ అభిమానులు ఎదురుచూస్తున్న సోమవారం రానే వచ్చింది. ఈ రోజు కన్నప్ప చిత్రం నుంచి మరో నూతన అప్డేట్ వచ్చింది. ఇప్పటికే గడిచిన రెండు నెలలుగా ప్రతి సోమవారం కన్నప్ప సినిమాలో నటించిన నటీనటులను రివీల్ చేస్తూ వాళ్ల పాత్రలను పరిచయం చేస్తు వస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఇప్పటికే అక్షయ్ కుమార్, శరత్ కుమార్, మధుబాల, దేవరాజ్, ముఖేష్ రిషి, మంచు అవ్రామ్, అర్పిత్ రంకా, టిక్కి పాత్రలకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌లు రిలీజ్ చేశారు. తాజాగా ఈ కన్నప్ప సినిమాలో నటిస్తున్న మరో సీనియర్ నటి ఐశ్వర్య ఫస్ట్ లుక్‌ను రిలీజ్ చేశారు. అంతేకాదు ఆమె నటించిన మారెమ్మ పాత్రను, చేసే పనిని రివీల్ చేశారు. అడవిని పీడించే ఆరాచకం.. మారెమ్మ.. కుతంత్రమే తన మంత్రం అంటూ ట్యాగ్ లైన్ తగిలించారు. ఈ లుక్‌లో ఐశ్వర్య చాలా భయంకరంగా, క్రూరంగా ఉంది. ఇప్పుడు ఈ పోస్టర్ సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతోంది. మంచు విష్ణు కలల సినిమాగా తెరకెక్కుతున్న ఈ సినిమాకు మహా భారతం సీరియల్ డైరెక్టర్ ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తుండగా డిసెంబర్‌లో ఈ సినిమా పాన్ ఇండియా వైడ్‌గా ప్రేక్షకుల ముందుకు రానుంది.







## హరిహరవీరమల్లుపై కీలక అప్‌డేట్

### మార్చి 28న విడుదల కానున్నట్లు ప్రకటన

పవన్ కల్యాణ్ కథానాయకుడిగా రూపొందుతున్న పీరియాడిక్ యాక్షన్ అడ్వెంచర్ మూవీ 'హరి హర వీరమల్లు' క్రిష్, జ్యోతికృష్ణ దర్శకత్వంలో ఇది సిద్ధమవుతోంది. రెండు భాగాలుగా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. తొలి భాగానికి సంబంధించి చిత్రీకరణ ముగింపుదశకు చేరుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే 'హరిహర వీరమల్లు' రిలీజ్ డేట్‌ను చిత్రబృందం తాజాగా ప్రకటించింది. వచ్చే ఏడాది మార్చి 28న ప్రపంచవ్యాప్తంగా దీనిని విడుదల చేయనున్నట్లు తెలిపింది. 'అన్‌స్టాపబుల్ ఫోర్స్, అన్‌బ్రేకబుల్ స్పిరిట్ మార్చి 28న విడుదల కానుంది' అని పేర్కొంది. దీనిపై పవన్ అభిమానులు ఆనందం వ్యక్తంచేస్తున్నారు. పవన్ కల్యాణ్ రాజకీయాల్లో బిజీగా ఉండటంతో ఈ సినిమా చిత్రీకరణ వాయిదా పడుతూ వస్తోంది. తన సన్నివేశాలను పూర్తి చేసేందుకు తాజాగా ఆయన అంగీకరించారు. ఈ క్రమంలోనే సోమవారం ఉదయం 7 గంటలకు విజయవాడలో సిద్ధం చేసిన భారీ సెట్‌లో షూట్ మొదలైంది. ఈ విషయాన్నీ చిత్రనిర్మాణ సంస్థ తెలియజేసింది. హాలీవుడ్ స్టంట్ డైరెక్టర్ నిక్ పాల్ ఆధ్వర్యంలో భారీ యాక్షన్ సన్నివేశాలు ఇక్కడ షూట్ చేయనున్నారని సమాచారం. పవన్‌తోపాటు కీలక నటీనటులు ఇందులో భాగం కానున్నారని తెలుస్తోంది.రెండు భాగాలుగా రానున్న ఈ మూవీ తొలిభాగం 'హరిహర వీరమల్లు పార్ట్ 1: స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో విడుదల కానుంది. అనుపమ్‌ఖేర్, బాబీ డియోల్, నిధి అగర్వాల్, నోరాహి ఫతేహి, విక్రమ్ జీత్, జిషుసేన్ గుప్త కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి ఎం.ఎం.కీరవాణి స్వరాలు అందిస్తున్నారు. మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఇది నిర్మితమవుతోంది.


Printed, Published and Owned by **Adula Thirupathi,** Printed at Ramani Web Offset Printers, H.No 8-82/11/1, Auto Nagar, Bommakal Road, Village, mdl & Dist : Karimnagar 505001,Telangana State, Published from 2-5-23, Mudhiraj street,Vemulawada Town, mandal, Siricilla Dist, (Karimnagar Dist) 505302,Telangana State. **Editor: Adula Thirupathi.** Email: prajanaava@gmail.com. Phone No: 99484 33277. RNI NO : **TELTEL/2023/87657**